




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :211 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 04 - ఫభ్రవరి - 2026


# వాణిజ్య ఒప్పందానికి ఓకే



భారత్‌పై సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తున్నాం

ప్రధానితో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన

25 శాతం అదనపు సుంకాలూ ఉండబోవన్న శ్వేతసౌధం

ట్రంప్‌నకు 140 కోట్ల మంది తరపున కృతజ్ఞతలు.. సుంకాల తగ్గింపుపై మోదీ

దిల్లీ: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై

## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం.. అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..!



ఢిల్లీ: వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని అమ్మేశారని విమర్శించారు. "దాదాపు నాలుగు నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందం సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఎందుకు ఖరారైందో మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రధానిపై తీవ్ర ఒత్తిడి ఉంది. అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణం. వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు. రైతుల కష్టాన్ని, మొత్తం దేశాన్నే అమ్మేశారు" అని రాహుల్ విమర్శలు చేశారు.

విమర్శలు ఎదురైనా.. మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ

అంతకుముందు భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. మిగతా..2లో

## సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో
# రెబల్స్ పోరు



- సంగారెడ్డి, సదాశివపేటలలో రెబల్స్ బెడద
- పార్టీ నిర్ణయాన్ని కాదని బరిలో నిలిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు కూడా

## హైదరాబాద్ రైల్వే
# హబ్ కాబోతుంది

- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి


వివరాలు 2లో..

హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం

## మేడారం జాతర
# విజయవంతం

- మేడారం జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ప్రశంసించారని మంత్రి సీతక్క తెలిపారు.
- క్లాస్, మాస్‌తోపాటు ఉన్నతస్థాయి వర్గాల వారూ ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు.


2లో..

హైదరాబాద్, ఫిబ్రవరి 03: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం
## రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదు


2

- అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు
- దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందని చెప్పిన ప్రభుత్వ వర్గాలు

ఢిల్లి : అమెరికాతో కుదిరిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ముప్పు లేదని, వారి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చిచెప్పాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నితమైన రంగాలను విదేశీ ప్రభావం నుంచి కాపాడేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశాయి. అదే

## ప్రధాని మోదీకి ప్రముఖుల
# అభినందనలు

**అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మైలురాయి**

- భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నట్లు ట్రంప్ వెల్లడి
- అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందన్న ట్రంప్



ఢిల్లి : భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ సహా పలువురు స్పందించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మిగతా..2లో

## ప్రధాని మోదీ వణికిపోయి దేశాన్ని
# అమెరికాకు అమ్మేశారు

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు
- ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారన్న రాహుల్


2లో..

ఢిల్లి : అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు. భారత జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని దుయ్యబట్టారు. లోక్ సభ నుంచి బయటకు వచ్చిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 4 నెలలుగా ఆగిపోయిన ఒప్పందం సాయంత్రానికి ఎలా జరిగిందని ప్రతిపక్ష రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ప్రధాని మోదీపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవటం ఇదే మొదటిసారి అని రాహుల్ అన్నారు. "అమెరికా ఒత్తిడితో ప్రధాని మోదీ వణికిపోయారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
## కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు


2

- రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా
- అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం
- ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు,

## మున్సిపల్ ఎన్నికలు..
# మంత్రులకు సీఎం దిశానిర్దేశం

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.

ఈ ఎన్నికల్లో విజయంపై నివేదికలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే ఉన్నాయని వారికి తెలిపారు.


మిగతాది 2లో

హైదరాబాద్, ఫిబ్రవరి 03: పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటినట్లే మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని తన కేబినెట్ సహచర మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార వ్యూహాలపై మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లో తన కేబినెట్ మంత్రులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంపై వారితో సమీక్షించారు. ఈ ఎన్నికల్లో విజయంపై నివేదికలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే ఉన్నాయని వారికి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారికి సర్వే నివేదికలు అందజేశారు. అన్ని మున్సిపాలిటీల్లో గెలువబోతున్నామని జోస్యం చెప్పారు సీఎం రేవంత్. అయినా ఎన్నికల చివరి వరకు చాలా అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు. ఇంకా ఎవరైనా రెబల్స్ ఉంటే.. వారిని రాజీ చేయాలని ఆదేశించారు. మంత్రులందరూ జిల్లాలకు వెళ్లాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అలాగే సర్వేల్లో వెనకబడిన మున్సిపాలిటీలను ఈ సందర్భంగా మంత్రులకు ఆయన సోదాహరణగా వివరించారు. అదే విధంగా జిల్లాల పర్యటన వివరాలను మంత్రులను

## మద్యం అధిక ధరలకు
# విక్రయిస్తే చర్యలు

- అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు
- దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలి
- అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచన


వివరాలు 2లో..

## మొదటి పేజి తరువాయి

## మున్సిపల్ ఎన్నికలు.. మంత్రులకు సీఎం దిశానిర్దేశం

అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజు వారి రిపోర్ట్ తనకు అందించాలని ఈ సందర్భంగా మంత్రులకు స్పష్టం చేశారు. ఇక అసంతృప్తి నేతలను బుజ్జగించాలని మంత్రులకు సీఎం రేవంత్ సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలతోపాటు పలు మున్సిపల్ కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. నామినేషన్ల విత్ డ్రా సైతం నేటితో ముగిసింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 13వ తేదీన వెలువడనున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే ఎవరికి వారు రంగంలోకి దిగి తమ సత్తా చాటేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అమరావతి : మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. దీని వల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని వెల్లడించారు. ఎక్సైజ్ అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం
## ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మైలురాయి

ఒక చారిత్రక మైలురాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ఒప్పందాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రధాని మోదీకి సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని సీఎం తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటుందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. సుంకాలు 18 శాతం తగ్గించడం రైతులకు గొప్ప వరం: సుంకాలు తగ్గిస్తానన్న ట్రంప్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఉపముఖ్యమంత్రి పవన్, అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. అమెరికా సుంకాలు 18 శాతం తగ్గించడం రైతులకు గొప్ప వరమని పవన్‌కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భారత్‌అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం: ప్రధాని మోదీ నాయకత్వంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారతదేశానికి గొప్ప విజయమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో కీలక ముందడుగు సాధించామని కొనియాడారు. అమెరికా టారిఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతం సుంకాల తగ్గింపు భారత ఎగుమతులు, తయారీ రంగానికి భారీ ఊతమిచ్చే నిర్ణయమన్నారు. ఈ మార్పు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సముద్ర ఆహార ఎగుమతులు, ఎంఎస్ ఎంఈలు, వ్యవసాయ ఎగుమతులు, అభివృద్ధి చెందుతున్న తయారీ హబ్‌లు ప్రత్యక్షంగా లాభపడనున్నాయని పేర్కొన్నారు. భారత్‌అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడనుందని అభిప్రాయపడ్డారు. ఈ కీలక ఒప్పందాన్ని సాధించిన చర్చా బృందాలకు, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలకు, అలాగే రెండు దేశాల నాయకత్వాలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ లోకేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
## కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు

విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై హై–స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

## మేడారం జాతర విజయవంతం

కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు. నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

## సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు

రెబల్స్ బెడద తప్పడం లేదు. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులకు హెచ్చరిక జారీ చేశారు. తనను, పార్టీ నిర్ణయాన్ని కాదని ఎవరైనా నామినేషన్ వేస్తే వారిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు ఉంది. అయితే పార్టీ అధిష్ఠానం ఇప్పటికే అభ్యర్థులకు బీ–ఫామ్‌లు అందజేసింది. పోటీకి ఆసక్తి చూపుతున్న మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుని పార్టీ బీ–ఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు సహకరించాలని జగ్గారెడ్డి సూచిస్తున్నారు.

## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం..
## అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..!

చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథను ఉటంకిస్తూ తాను ప్రస్తావించిన అంశాలతో కూడిన కథనం ప్రతిని రాహుల్ ధ్రువీకరించారు. స్పీకర్ ఆదేశాలను గుర్తుచేస్తూ.. ఆ కథనం కాపీని అథెంటికేట్ చేసినట్లు చెప్పారు. ఎంపీలు ఏదైనా డాక్యుమెంట్‌ను ధ్రువీకరించాలంటే.. తమకు తెలిసినంత వరకు అందులోని విషయాలు సరైనవేనని పేర్కొంటూ సంతకం చేసిన కాపీని సమర్పించాల్సి ఉంటుంది.

### లోక్‌సభలో దుమారం రేపుతున్న మాజీ ఆర్మీ చీఫ్ ఆటోబయోగ్రఫీ..

భారత ఆర్మీ మాజీ అధిపతి జనరల్ ఎం.ఎం. నరవణె రాసిన ఆత్మకథ ప్రస్తుతం దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. సాధారణంగా సైనికాధికారుల ఆత్మకథలు వారి జీవిత ప్రయాణం, పడిన కష్టాలు, ఆర్మీలో అనుభవాలు, దేశసేవ గురించిన విషయాలు ప్రధానంగా ఉంటాయి. కానీ ఇంకా విడుదలే కాని ఈ పుస్తకం మాత్రం ఆర్మీపై రాజకీయ ఒత్తిళ్ల గురించి, సరిహద్దుల్లో జరుగుతున్న విషయాలపై చర్చించడం దుమారం రేపింది. ఇక ఈ పుస్తకంలోని అంశాలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని లోక్‌సభలో నిలదీయడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకోవడమే కాదు... కేంద్ర ప్రభుత్వ పాలన, దేశ భద్రత, నిజానిజాలు అన్న అంశాలపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యం..

ఎం.ఎం. నరవణె ఆటోబయోగ్రఫీలో ప్రధానంగా దేశ భద్రతకు సంబంధించిన అంశాలు.. మరీ ముఖ్యంగా చైనా, పాకిస్తాన్, లడఖ్, గాల్వాన్ ఘటన, కాశ్మీర్ పరిస్థితులు వంటి సున్నితమైన విషయాలపై తన అభిప్రాయాలు వెల్లడించినట్టు ప్రచారం జరుగుతోంది. సరిహద్దులో ఏదో జరుగుతోందని, నిజాలను కేంద్ర ప్రభుత్వం కప్పిపుచ్చుతోందా అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం - సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ

### మొదటి పేజి తరువాయి

ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్ షీట్ లో ఎందుకు మిస్ అయ్యాయనే దానిపై ప్రధానంగా చర్చ జరిగింది. విచారణ అంశాలు, ఛార్జ్ షీట్ లో అంశాలు, ప్రభుత్వ నివేదికలో తేడాలపై అధ్యయనం చేసి వాస్తవాలను సమర్పించేందుకు విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కమిటీ ఏర్పాటు చేసి నిర్ణీత కాలపరిమితిలో నివేదిక తెప్పించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు మీడియాకు వివరించారు. తప్పు జరుగుతోందని తెలిసినా నాటి పాలకులు మౌనంగా ఉన్నారని స్పష్టమవుతోందన్నారు. సిట్ నివేదికతో పాటు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమాచారం పైనా సుదీర్ఘంగా చర్చించామన్నారు. తిరుమల లడ్డూలో పందికొవ్వు కలిసిందని ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారని పయ్యావుల గుర్తు చేశారు. బీఫ్ టాలో, లార్డ్, ఫిష్ ఆయిల్ లడ్డూకి వాడిన రసాయనాల్లో వాడినట్లు ఎన్డీడీబీ నిర్ధారించిందని వెల్లడించారు. తన వద్దకు వచ్చిన వాస్తవాలు సీఎం ప్రజల ముందు పెట్టాలా వద్దా అని ప్రశ్నించారు. ఎన్డీడీబీ నివేదిక తరహాలోనే లడ్డూలో రసాయనాల వాడకంపై 2022 వైఎస్సార్సీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నాటి ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఆ నివేదిక ఆధారంగా నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా మరింత ప్రోత్సహించటాన్ని ఏమి అనాలని నిలదీశారు. చుక్క పాలు లేకుండా నెయ్యి అంటూ రసాయనాలు తయారు చేసిన విధానంపై ప్రజల్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. ఫేక్ డాక్యుమెంట్స్ తో వైష్ణవి డెయిరీ నెయ్యి కొనుగోళ్ల టెండర్లలో పాల్గొంటోందని తెలిసి కూడా నాడు మౌనం వహించిన వారంతా నేరస్థులేనని వ్యాఖ్యానించారు. ఘోరమైన నేరంలో భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకోవడం కోసమే విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తేల్చి చెప్పారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప రాజకీయ కోణం ఇందులో లేదు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోంది. తిరుమల లడ్డూలో కల్తీ జరిగింది కానీ జంతు కొవ్వు లేదన్నట్లు వైఎస్సార్సీపీ నేతల మాటలు ఉన్నాయి. లడ్డూలో కల్తీని వైఎస్సార్సీపీ సమర్థిస్తోందా? 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. హిందూ ధర్మం మూలలను దెబ్బతీసే విధంగా వైసీపీ చర్యలు ఉన్నాయి. అజెండా అంశాలు పక్కన పెట్టి మరీ కల్తీ లడ్డూ వ్యవహారంపైనే చర్చించాం. –పయ్యావుల కేశవ్, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, మంత్రులు గత ప్రభుత్వ హయాంలోనే కల్తీ: వైఎస్సార్సీపీ హయాంలో టెండర్ నిబంధనల్ని సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని కేబినెట్ అభిప్రాయపడింది. ఈవోగా ఉన్న సింఘాల్ సడలించిన నిబంధల్ని తిరస్కరించే విచక్షణాధికారం ఉన్నప్పటికీ ఆ దిశగా నిర్ణయం తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. వైఎస్సార్సీపీ హయాంలో 2022లో చేయించిన సీఆర్టీఐ నివేదికలోనే కల్తీ నిర్ధారణ అయినా చర్యలు తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. సిట్ నివేదికతోపాటు ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంపై కేబినెట్ లోతుగా చర్చించింది. లడ్డూలో రసాయనాలు వాడకం అంశంలో విస్తుపోయే అంశాలు బయట పడుతున్నాయని మంత్రులు తెలిపారు. అడ్వకేట్ జనరల్ ను మంత్రివర్గం కేబినెట్ కు పిలిపించింది. సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ తో చర్చించారు. నివేదికలోని ప్రతి అంశంపై లోతుగా మంత్రివర్గంలో చర్చించారు. మంత్రి పార్థసారథి వివరణ: వైఎస్సార్సీపీ హయాంలో కొనుగోలు కమిటీలో తాను, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సభ్యులుగా ఉన్నా తమని సమావేశానికి కనీసం ఆహ్వానించలేదని మంత్రి పార్థసారథి క్యాబినెట్ దృష్టికి తీసుకొచ్చారు. తమను పిలవకపోగా కొనుగోలు కమిటీలో సభ్యులు కానీ కరుణాకర్ రెడ్డి పాల్గొన్న విషయాన్ని మంత్రివర్గానికి పార్థసారథి వివరించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కమిటీలో లేని కరుణాకర్ రెడ్డిలు నిబంధనలు సడలించి కల్తీకి తెరలేపారని మంత్రివర్గం అభిప్రాయపడింది. కల్తీ రసాయనాలతో 20 కోట్ల లడ్డూలను తయారుచేసి పంపిణీ చేయటాన్ని తీవ్రంగా మంత్రివర్గం తప్పుబట్టింది. అయోధ్య రామమందిరానికి సైతం అవే కల్తీ లడ్డూలు

## ప్రధాని మోదీ వణికిపోయి దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

### మొదటి పేజి తరువాయి

అమెరికాకు మోదీ మన దేశాన్ని అమ్మేశారు. నాలుగు నెలలుగా నిలిచిన ఒప్పందంపై అకస్మాత్తుగా సోమవారం రాత్రి మోదీ సంతకం చేశారు. సంతకం చేయాలని మోదీపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అమెరికా ఒత్తిడితోనే ఒప్పందంపై మోదీ రాజీపడ్డారు. ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారు. నరేంద్ర మోదీ ఇమేజ్‌ను వేలాది కోట్ల రూపాయలు వ్యయం చేసి తీర్చిదిద్దారు. అందుకే మన ప్రధాని రాజీపడాల్సి వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అనేది దేశప్రజలు ఆలోచించాలి. కానీ చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతను అడ్డుకున్నారు. దేశ రైతుల కష్టాన్ని ఈ ఒప్పందంలో మోదీ అమ్మేశారు. కేవలం రైతులనే కాదు దేశాన్ని కూడా అమ్మేశారు. అందుకే నన్ను సభలో మాట్లాడనివ్వలేదు."

**రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత**

వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు : రాహుల్ గాంధీ

"అదానీపై అమెరికాలో ఓ కేసు ఉంది. వాస్తవానికి ఆ కేసు మోదీపై పెట్టాల్సిన కేసు. వారు అదానీని టార్గెట్ చేయటంలేదు. వారు నరేంద్ర మోదీ ఆర్థిక నిర్మాణాన్ని టార్గెట్ చేశారు. రెండోది ఎప్‌స్టీన్ ఫైల్స్ అవి ఇంకా విడుదల కాలేదు. అమెరికా బయటపెట్టని ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో చాలా విషయాలున్నాయి. ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో మోదీపై చాలా ఒత్తిడి ఉంది. వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు. ప్రధాని అమెరికాకు ఎందుకు లొంగిపోయారన్నది ప్రజలు అర్థం చేసుకోవాలి." అని రాహుల్ గాంధీ అన్నారు.

### రాహుల్ గాంధీ విమర్శలకు బీజేపీ కౌంటర్

మరోవైపు వాణిజ్య ఒప్పందం విషయమై అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ తలొగ్గారన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలను అధికారపక్షం తిప్పికొట్టింది. కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలకు అనుకూలమా?లేక వ్యతిరేకమా? చెప్పాలని బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.

### పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు

అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ దుయ్యబట్టారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా సభ అదుపులోకి రాకపోవడంతో బుధవారానికి లోక్ సభ వాయిదా పడింది. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. ఈ ఆందోళనలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సరెండర్ మోదీ, ఎప్‌స్టీన్ మోదీ, మోదీ–ట్రంప్ భాయీ భాయీ అంటూ నినాదాలు చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం- రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదు

### మొదటి పేజి తరువాయి



వెనిజువెలా నుంచి ముడి చమురును కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించాయి. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన చర్చల అనంతరం వెలువడిన ఈ ఒప్పందంపై వస్తున్న సందేహాలకు ప్రభుత్వ వర్గాలు మంగళవారం పూర్తి వివరణ ఇచ్చాయి.

రైతులే మాకు ముఖ్యం

అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్యం అంటే భారతీయ రైతులు నష్టపోతారనే ఆందోళన ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టతనిచ్చాయి. "మా చర్చల్లో ప్రధాన అజెండా రైతుల రక్షణే. వ్యవసాయం, డెయిరీ రంగాలు భారత్‌కు గుండెకాయ లాంటివి. ఈ రంగాల్లోకి విదేశీ ఉత్పత్తులను ఇష్టారీతిన అనుమతించం. 'కీ ప్రొటెక్షన్స్' విషయంలో ఎక్కడా తగ్గలేదు. మార్కెట్ విస్తరణ జరుగుతున్నా, దేశీయ రైతుల ప్రయోజనాలకు రక్షణ కవచం ఉంటుంది" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి.

వెనిజువెలా ఆయిల్ ఎందుకు?

ఇంధన సరఫరా విషయంలో భారత్ తన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. "మేము చమురు ఎక్కడి నుంచి కొనాలనేది ఆయా మార్కెట్ రేట్లపై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ఆంక్షలు లేని ఏ దేశం నుంచైనా మేము ఆయిల్ కొంటాం. గతంలో వెనిజువెలాపై ఆంక్షలు ఉన్నాయి కాబట్టి కొనలేదు. ఇప్పుడు ఆంక్షలు తొలగిపోయాయి. కాబట్టి కచ్చితంగా కొంటాం" అని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు.

ట్రంప్ మాస్టర్ ప్లాన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు రోజుల క్రితం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మేము ఒక డీల్ కుదుర్చుకున్నాం. భారత్ ఇకపై వెనిజువెలా నుంచి ఆయిల్ కొంటుంది. ఈ కాన్సెప్ట్‌పై ఒప్పందం జరిగింది" అని ఆయన వెల్లడించారు. అటు రష్యాను దెబ్బకొట్టడానికి, వెనిజువెలాను దగ్గర చేసుకోవడానికి ట్రంప్ ఈ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, భారత్ పై విధించిన టారిఫ్ లను కూడా ట్రంప్ ఎత్తేశారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ తర్వాత ట్రంప్ ఈ గుడ్ న్యూస్ చెప్పారు. భారతీయ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. ఇది భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరట. పరస్పర సుంకాల తగ్గింపు ద్వారా ఇరు దేశాలకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సంబంధాలు మళ్లీ పట్టాలెక్కాయి

గత ఏడాది కాలంగా భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనడంపై ట్రంప్ ఆగ్రహంతో ఉన్నారు. భారత్ పై ప్రతీకారంగా భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. ఇది దశాబ్ద కాలంలోనే అత్యంత గడ్డు పరిస్థితి. కానీ తాజా ఒప్పందంతో ఆ మబ్బులన్నీ విడిపోయాయి. వ్యూహాత్మక, ఆర్థిక సహకారం మళ్లీ బలపడింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.45 లక్షల కోట్లు) చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయ ప్రాధాన్యతలను కాపాడుకుంటూనే, అమెరికాతో బంధాన్ని పెనవేసుకోవడమే ఈ ఒప్పందం సారాంశం అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు వెల్లడికానున్నట్లు అధికారులు తెలిపారు.

## పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు

**సుస్థిర ప్రగతికి దోహద పడేలా బడ్జెట్ ఉందన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపాటు**

**3 హైస్పీడ్ రైల్ కారిడార్లు రాబోతున్నాయని వెల్లడి**

హైదరాబాద్: ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్–2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బడ్జెట్ సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు : ప్రతి జిల్లాకు బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని వివరించారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు – కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

"సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్ అంటే ఉచితాలు ప్రవేశపెట్టడమే అనే విధంగా ఆలోచిస్తున్నారు. కానీ ఈ ఏడాది బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం, బావితరాల భవిష్యత్ కోసం, 2047లో భారతదేశం ఒక అభివృద్ధి చేసిన దేశంగా పరివర్తన చెందేందుకు వేస్తున్న మరో అడుగు ఈ సంవత్సరం బడ్జెట్. హైదరాబాద్ కు రైల్వే ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి"– కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

మారబోతోంది : కాజీపేట రైలు మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. కొమురవెల్లి, జోగులాంబ స్టేషన్లను త్వరలోనే ప్రారంభించబోతున్నట్లుగా చెప్పారు. ఇప్పటికే 5 వందే భారత్, రెండు అమృత్ భారత్ రైళ్లను కేంద్రం తెలంగాణకు ఇచ్చిందన్నారు. కవచ్ సాంకేతికత ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆ పనులు రాష్ట్రంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. దేశంలోనే కవచ్ పనులు పూర్తిచేసుకున్న రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. రైల్వే హబ్ గా కూడా హైదరాబాద్ కాబోతుందన్నారు.

గ్రామీణ, పట్టణ సంస్థలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేసినట్లుగా కిషన్ రెడ్డి వివరించారు. ఐటీ, డిజిటల్, హైస్పీడ్ రైలు




కారిడార్ లాంటి పలు అంశాలకు పెద్దపీట వేయడం జరిగిందని కిషన్ రెడ్డి వివరించారు. 23 లక్షల ఎమ్ఎస్ ఎమ్ ఈలు తెలంగాణలో ఉన్నాయన్న ఆయన ఈ బడ్జెట్ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. గ్లోబల్ బయో ఫార్మాహబ్ గా హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అర్బన్ డెవలప్ మెంట్ కోసం హైదరాబాద్ కు నిధులు కేటాయిస్తామని వివరించారు. కర్ణాటక తర్వాత తెలంగాణ ఐటీ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్న ఆయన ఈ రంగంలో పన్నులు తీసుకురావడం ఎంతో మేలన్నారు. పై కిషన్ రెడ్డి విమర్శలు : పార్లమెంటులో ఒక్క ఎంపీ ఉన్న కమ్యూనిస్టులు మోదీని గద్దెదించుతారా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ముందు కమ్యూనిస్టుల పార్టీలు కనుమరుగు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ఎస్ ఐఆర్ దేశం అభివృద్ధి కోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అర్థం కాకపోతే ఏం చేస్తామని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ దగా వల్ల సింగరేణి భ్రష్టు పట్టిందన్నారు.

### మొదటి పేజి తరువాయి

## వాణిజ్య ఒప్పందానికి ఓకే

చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం(ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాల తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తిమేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా



ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసంపన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని మోదీ వివరించారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల వేళ వికారాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయి. మంగళవారం వికారాబాద్ పట్టణం రాజీవ్ గృహకల్ప ౹20వ వార్డురి కు చెందిన కృష్ణ రెడ్డి(కిట్టు), ముజ్జు, పాషా, మిర్బాజ్ ఖాన్, అఫ్రోజ్, నదీమ్, రహీం, రఫి, సోహైల్, భాను, చరణ్, రహీం, ఆఫ్జర్ ఖాన్, ముస్తఫా, జైలాబ్ లతో పాటు మరో 50మంది కాంగ్రెస్ పార్టీనీ వీడి వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి,సుభాన్ రెడ్డి,భరత్ వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీని వీడిన కాంగ్రెస్ యువనాయకులు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మహమ్మద్ సోహెల్, మహమ్మద్ జహంగీర్ లు కాంగ్రెస్ పార్టీ మోసాలు బరించలేక కారు పార్టీ(బీఆర్ఎస్)లో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) గరి సమక్షమలో చేరారు. గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆహ్వానించారు. విరితో పాటు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి చెందిన శరత్ బాబు, నాగరాజు, కడమంచి కృష్ణ, మారమని రాము యాదవ్ తదితరులు చేరారు.

# మెట్టుపల్లి గ్రామం లో సర్పంచ్ అద్వర్యం లో గ్రామసభ విజయవంతం..



**అక్షరవిజేత :జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి, 3) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ మంద సుధాకర్ అద్వర్యం లో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభ లో పలు అంశాలపై చర్చించగా ఒక సమస్య పరిగణములకు తీసుకున్నట్టు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో నల్లాల పైప్ లైన్ గురించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేయాలని గ్రామ సభలో వార్డ్ మెంబర్స్ కార్యదర్శి గ్రామ పెద్దలు గ్రామ సభలో తీర్మానం చేసినట్లు సర్పంచ్ మంద సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రాత్రిపూట యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్ కు తరలింపు

యూరియా, దొరకక మొట్లపల్లిలో వేసెంగి పంటలను వేసిన రైతుల ఇబ్బందులు

ప్రభుత్వ యాప్ లు..ఈ అధికారులకు పట్టవా?

రైతులకు యూరియా, దొరకకపోవడంతో వేసెంగి పంటలు వేయకుండా..యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్న రైతాంగంలి





**అక్షరవిజేత:జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి, 3) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యూరియా, బస్తాలను బ్లాక్ మార్కెట్ కు తరలించిన సహకార సంఘం అధికారులను సస్పెండ్ చేయండి అని రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్ల పల్లి గ్రామంలో సొసైటీ ద్వారా రైతులకు యూరియా బస్తాలు తప్పని తిప్పలు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి పాసుబుక్ పట్టా ఆధార్ కార్డ్ ద్వారా ఆన్లైన్ చేసిన తర్వాత ఓటీపీ నెంబర్ ఆన్లైన్లో వచ్చిన తర్వాత బస్తాలు ఇవ్వడం లేదని నైట్ లో బస్తాలు ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు రైతుల గురించి పట్టించుకోవాలని రైతులకు సరిపడా యూరియా బస్తాలను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీదత్త కళాశాలలో బలవంతపు వసూళ్ల దందా



బందెల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కాలేజీ గేట్ ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలో గల శ్రీ దత్త ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం పెనాల్టీ పేరిట దందా నిర్వహిస్తున్నారని సమాచారంతో ఇండియన్ నేషనల్ యువజన పార్టీ ఫౌండర్ బందెల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల గేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బందెల క్రాంతి కుమార్ మాట్లాడుతూ...కాలేజీ యాజమాన్యం చీటికీ మాటికీ అపరాధ రుసుముల పేరిట విద్యార్థులను వేదిస్తున్నారని మండిపడ్డారు. దానిలో భాగంగా విద్యార్థులు కాలేజీ లైబ్రరీ మెంబర్షిప్ కోసం ఫీజు కట్టినప్పటికి ప్రత్యేక బుక్స్ పేరిట 5,000/- రూపాయలను బలవంతంగా వసూల్ చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్ లను కూడా యాజమాన్యం తమ ఖాతాలో జమ చేసుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాగే అనారోగ్యం కారణంగా విద్యార్థులు కాలేజీ రాలేకపోయినప్పుడు డాక్టర్ సర్టిఫికెట్ తీసుకొచ్చిన అటెండెన్స్ పేరిట అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే విద్యార్థులను ఒక్క మార్కు తో ఫెయిల్ చేసి బ్యాక్ లగ్ సబ్జెక్టుల పేరిట దందా చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కొత్తగా వచ్చిన డైరెక్టర్ సంతోష్ కుమార్ కొత్త రూల్స్ పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, యూనిఫామ్ పేరిట, చెప్పులు సరిగ్గా లేవని, కళాశాలకు లేటుగా వస్తున్నారని జరిమానా విధిస్తూ విద్యార్థులను ఇబ్బంది చేస్తున్నారు. గట్టిగా అడిగిన విద్యార్థులను టార్గెట్ చేసి వ్యక్తిగతంగా ఇంటర్నల్ ఎగ్జామ్స్ లో ఫెయిల్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కాలేజీ యాజమాన్యంకు వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధ్వజమెత్తరు.

# జనగామ జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి





అటవీ శాఖ, పోలీస్ శాఖ అధికారులు పాదముద్రలను స్వీకరించి కదలికలను ట్రాక్ చేస్తున్నారు..

చుట్టుపక్కల గ్రామస్తులు జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండాలి..

పెద్దరమన్ చెర్ల గ్రామ సర్పంచ్ వల్లాల మల్లేశం..





**అక్షర విజేత,జనగామ పెద్ద రామంచర్ల :** జనగామ జిల్లా పెద్దరామంచెర్ల గ్రామ పరిసర ప్రాంతాల్లోకి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కొలనుపాక గ్రామం మీదుగా పెద్దపులి జనగామ జిల్లాలోకి ప్రవేశించినట్లు అందుతున్న సమాచారం అటవీ శాఖ, పోలీసుశాఖ అధికారులను అప్రమత్తం చేసింది.వన్యప్రాణుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రాధాన్యత. అటవీ శాఖాధికారులు ప్రస్తుతం పులి పాదముద్రలను సేకరించి, దాని కదలికలను ట్రాక్ చేస్తున్నారు.జనగామ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ దడిగోని భావి వద్ద కు పెద్ద పులి ఉదయం వచ్చింది.కావున పరిసర జనగామ మండల పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరామచర్ల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.

# నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫామ్ లను అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టిజిఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి









**అక్షర విజేత: నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి స్వగృహం నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫాంలను అందజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టిజిఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అందజేశారు.


1వ వార్డు: మేటి సంగోండా మాధవి ప్రసాద్
2. సురేఖ విట్టల్
3. మఠం శైలజ ఆనంద్
4. దారం శంకర్ సెట్
5. కర్ర మహేష్ చౌహన్
6. భగవాన్ లక్ష్మణ్
7. సాగర్ శేట్కర్
8. నగేశ్ కుమార్ శేట్కర్
9. బాణాపురం రాజు
10. ఫర్హానా బేగం
11. చీలపల్లి రుక్మిణి గోపాల్ రెడ్డి
12. షారుక్ ఖాన్
13. వివేకానంద
14. షాజియా
15. అస్మా ఫర్విన్

గార్లకు బీఫాంలోను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫామ్ లను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి







**అక్షర విజేత: నారాయణఖేడ్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి బీ ఫామ్ లను అందజేశారు.

1వ వార్డు అభ్యర్థిగా ర్యాకల అంజలి గోపాల్.
2వ వార్డు అభ్యర్థిగా మంజుల దుర్గయ్య,
3వ వార్డు అభ్యర్థిగా స్వప్న అభిషేక్ షెత్కార్.
4వ వార్డు అభ్యర్థిగా అభిషేక్ షెత్కార్.
5వ వార్డు అభ్యర్థిగా శేఖర్.
6వ వార్డు అభ్యర్థిగా సతీష్ కుమార్.
7వ వార్డు అభ్యర్థిగా విజయ్ బుజ్జి.
8వ వార్డు అభ్యర్థిగా నాగరాజు.
9వ వార్డు అభ్యర్థిగా జ్యోతి సత్యం చారి.
10వ వార్డు అభ్యర్థిగా సనా సుల్తానా సయ్యద్ ఆసిఫ్.
11వ వార్డు అభ్యర్థిగా వర్ష నగేష్.
12వ వార్డు అభ్యర్థిగా పరశురాం.
13వ వార్డు అభ్యర్థిగా మిట్టు.
14వ వార్డు అభ్యర్థిగా అమ్రిన్ ముజామిల్.
15వ వార్డు అభ్యర్థిగా రుబిన బేగం నజీబ్.

గార్లకు బీ ఫామ్ లను అందజేశారు.

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజలు కారు గుర్తుపైన ఓట్లు వేసి మా యొక్క అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పార్టీ అభ్యర్థులకు బి ఫార్మ్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సబ్బని అరుణ్ కు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బీఫామ్ అందించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ బీఫామ్ లు అందించారు..రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటి గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ధీమా వ్యక్తం చేశారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి ఐదు వార్డులు పోటీ..

బి ఫారాలు అందజేసి న తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్..





**అక్షరవిజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (ఫిబ్రవరి 3 ) :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలు, రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు టీఆర్పీ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఐదుగురు అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫారాలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**అభ్యర్థులు**

1) భూపాలపల్లి మున్సిపాలిటీ 10 వ వార్డ్ అభ్యర్థి అవధూత కవిత
2) భూపాలపల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు అభ్యర్థిగా గాజ వేణుగోపాల్
3) భూపాలపల్లి మునిసిపాలిటీ 22 వ వార్డు అభ్యర్థిగా కౌటం సౌమ్య
4) భూపాలపల్లి మున్సిపాలిటీ 28 వ వార్డ్ అభ్యర్థిగా ఇనుగాల ప్రణయ్ రాజ్
5) భూపాలపల్లి మున్సిపాలిటీ 29 వ వార్డు అభ్యర్థిగా మామిడి శ్రీకాంత్

ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో బహుజనుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలబడుతోందని తెలిపారు. గతంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర పార్టీల కార్యాలయాల ముందు బ్రతిమిలాడే పరిస్థితి ఉండేదని, నేడు మన పార్టీ నుంచే మన బహుజన అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వడం గర్వకారణమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన టీఆర్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఆర్పీ పార్టీ అభ్యర్థులు ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ పి కే సాగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా నాయకులు సంతోష్ శ్రీకాంత్ సిద్దు జస్వంత్ కోటేష్ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చదువును ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి









విద్యార్థి దశలో కష్టపడితే... జీవితమంతా సుఖ సంతోషాలే

బీసీ వసతి గృహ విద్యార్థులకు 'ప్రేరణ' కల్పించిన కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే, జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విద్యను ఆయుధంగా మల్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, విద్యార్థులకు పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు. ఉన్నత చదువు చదివి జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచించారు. ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం వసతి గృహాల్లో అనేక వసతులు అందుబాటులోకి వచ్చాయని, ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపించినందున చదువు పైనే దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాల వైపు దృష్టి పెడితే విలువైన సమయాన్ని కోల్పోతారని అన్నారు. చదువు కష్టంగా అనిపించిన ప్రతీసారి తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకుని మరింత కసి, పట్టుదలతో చదవాలని హితబోధ చేశారు. పాఠాలను బట్టీ పట్టకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే అది జీవితాంతం పనికి వస్తుందని ఉద్బోధించారు. ముఖ్యంగా బాలికలు మరింత పట్టుదలతో రాణించాలని, తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ బడుల్లో చదివే వారు ఏ విషయంలోనూ వెనుకబడి ఉండరని విద్యార్థుల్లో కలెక్టర్ ఆత్మవిశ్వాసం కల్పించారు. చక్కగా చదువుకుని అందరూ 10 గ్రేడ్ పాయింట్స్ సాధించాలని, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. పది పరీక్షల్లో ప్రతిభను చాటితే బిగ్ స్క్రీన్ పై టి.20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేయిస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని ఉపాధ్యాయులకు, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు వీలుగా అనువైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న, వసతి గృహాల నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై మట్టి మాఫియా కన్ను







సర్వే నం.684లో అక్రమ మైనింగ్... ప్రభుత్వ భూమికి భారీ నష్టం

దుండిగల్ తండాలో మట్టి మాఫియా ఆగడాలు

ప్రశ్నార్థకంగా రెవెన్యూ అధికారుల పాత్రలి

**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్ దుండిగల్ మండలం పరిధిలోని దుండిగల్ తండా, సర్వే నెంబర్ 684లో మట్టి మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి.రాత్రి సమయంలో భారీ యంత్రాలతో మట్టిని తవ్వి, ట్రాక్టర్లు మరియు టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ భూమికి భారీ నష్టం వాటిల్లడంతో పాటు, భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కాలంలో మట్టి మాఫియా కార్యకలాపాలు బహిరంగంగానే కొనసాగుతుండటంతో, అక్రమ మైనింగ్‌కు కొందరు అధికారుల అండదండలు ఉన్నాయన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ప్రత్యేకంగా దుండిగల్--జిన్నారం సరిహద్దు ప్రాంతంలో మట్టి మాఫియా రెచ్చిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ మట్టి తవ్వకాల కారణంగా రహదారులు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని, ట్రాక్టర్లు, టిప్పర్ల రాకపోకలతో తీవ్ర ధూళి సమస్య తలెత్తి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. నివాస ప్రాంతాలకు అతి సమీపంలోనే మట్టి తవ్వకాలు జరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మోపాల్ మండలంకు చెందిన 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణ ను దివాళా తీసిందని విమర్శించారు.వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు. ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నా యన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

కార్యక్రమంలో ముప్పాగంగా రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**అక్షర విజేత బెల్లంపల్లి :** రానున్న బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు మంగళవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డితో కలిసి బి ఫామ్ లు అందించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బెల్లంపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి రోడ్డు వెడల్పులు, సీసీ డ్రైన్స్ , నియోజకవర్గ అభివృధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# పంచాయతీ ఫలితాలే.. మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..






**అక్షరవిజేత:జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 3) :** పంచాయతీ ఎన్నికల ఫలితాలే.. మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 & 29 రాంనగర్, సుభాష్ కాలనీ న్యూ సుభాష్ కాలనీ లల్లో సీపీఐ మరియు సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జ్ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# 16వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**అక్షరవిజేత:జయ శంకర్ భూపల పల్లి జిల్లా ప్రతినిధి(,ఫిబ్రవరి 3) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 16 వార్డు లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వట్టెం జోష్ణ తిరుపతి కి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా, ఈ ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. అలాగే 16వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం వట్టెం జోష్ణ తిరుపతి గారికే అవకాశం ఇవ్వాలని, మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్ చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి అర్బన్ ప్రధాన కార్యదర్శి కరివేద మనోహర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువమోర్చా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మధ్యాహ్నం భోజనం పథకం ను పరిశీలించిన డివైఈవో రవీంద్ర భారతి



**అక్షర విజేత. ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం, బాదంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల -1ను ఏలూరు డివైఈవో మరియు ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్.రవీంద్ర భారతి పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు రుచి చూసి, స్వయంగా వడ్డించడం జరిగినది. పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రామకృష్ణ, ఎ.శ్రీనివాసరావు, ఆర్.లీలా కుమారి, సిఆర్ఎంటి రవి కిషోర్ పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు






**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**

**1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు.**

**వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్డుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. వీఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేషు బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సేంద్రియ ఉత్పత్తులు అందిస్తున్నాం

**వర్తి ఫుడ్స్ యాజమాన్యం బలుసు విజయలక్ష్మి సత్యనారాయణ**





**అక్షర విజేత దేవరపల్లి :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో వర్తి ఫుడ్స్ యాజమాన్యం బలుసు విజయలక్ష్మి సత్యనారాయణ లకు రాజమహేంద్రవరంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో నోడల్ అధికారి టీ.వీ.సూర్య ప్రకాష్ రావు సర్టిఫికెట్స్ అందించినారు మరియు తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మరియు ఆర్.టి. ఐ. హెచ్. డైరెక్టర్ వై. మేఘా స్వరూప్ అభినందనలు తెలియజేసినారు. ప్రభుత్వం ద్వారా రాజమహేంద్రవరం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో పరిశ్రమలు మరియు బిజినెస్ పై సాంకేతిక పరిజ్ఞాన, మార్కెటింగ్, బ్రాండింగ్ తదితర అంశాలపై మూడు రోజులు అవగాహన సదస్సు నిర్వహించినారు అనంతరం సర్టిఫికెట్స్ అందించినారు. ఈ సందర్భంగా బలుసు విజయలక్ష్మి సత్యనారాయణ మాట్లాడుతూ దేవరపల్లి లో వర్తి ఫుడ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన సేంద్రియ బియ్యం, బెల్లం, పచ్చడికారం, వంటకారాలు, చిరు ధాన్యాలు, గింజలు, నట్స్, డ్రై ఫ్రూట్స్, మసాలా దినుసులు అందిస్తున్నాం మరియు త్వరలో నేచురల్ కోల్డ్ ప్రెస్ ఆయిల్స్ పరిశ్రమ నెలకొల్పుతున్నాము అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నవేషన్ హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బోడా వెంకట్ రాక



**అక్షర విజేత దేవరపల్లి :** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోడా వెంకట్ నేడు 4వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు దేవరపల్లి మండలం చిన్నాయగూడెం రానున్నట్టు పిసిసి సభ్యులు జ్యేష్ఠ సతీష్ బాబు తెలిపారు..ఈ కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తప్పక హాజరుకాగలరు నూతనంగా నియమితులైన బోడా నియోజకవర్గాల పర్యటనలో భాగంగా చిన్నాయగూడెం గ్రామంలోని రాష్ట్ర కాంగ్రెస్ అసంఘటిత కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు విల్లూరు రమేష్ బాబు స్వగృహంలో గోపాలపురం నియోజకవర్గ సమావేశంలో పాల్గొంటారని తెలిపారుమొదటగా ఉపాధి హామీ పథకం పేరు మార్పు,పార్టీ సంస్థాగత నిర్మాణం,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తదితర అంశాలపై పత్రికా సమావేశంలో పాల్గొననున్నట్టు తెలిపారు.

## ఏడు డివిజన్ ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ



**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాబితాలో మిగిలిన ఏడుగురు అభ్యర్థులను మంగళవారం ప్రకటించింది. సోమవారం రాత్రి నగరంలోని 60 డివిజన్ కు గాను 53 డివిజన్ ల అభ్యర్థులను ప్రకటించగా మిగితా ఏడు డివిజన్ల అభ్యర్థులను పెండింగ్ లో ఉంచారు. ఏడు డివిజన్లకు సంబందించిన సర్వే వివరాలు పూర్తి స్థాయిలో రానందున వాటి అభ్యర్థులను ప్రకటించలేదని వెల్లడించారు. మంగళవారం ఏడు డివిజన్ లలో అభ్యర్థుల జాబితా ప్రకటించారు. 9 వ డివిజన్ అభ్యర్థి గా కేతావత్ సురేఖ, 21 వ డివిజన్ అభ్యర్థి గా పంచారెడ్డి లలిత, 39 వ డివిజన్ అభ్యర్థి గా శోభా, 43 వ డివిజన్ అభ్యర్థి గాఎర్రం గంగాధర్, 46 వ డివిజన్ అభ్యర్థి గా అయూబ్, 47వ డివిజన్ అభ్యర్థి గా పాంగ్రా మనోహర్, 52 వ డివిజన్ అభ్యర్థి గా మహ్మద్ అలీమొద్దీన్ లకు టికెట్ లు ఖరారు చేశారు.

## వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ,ప్రతినిధి ;** ప్రస్తుతం జరుగుతున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు భీమా వ్యక్తం చేశారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాములను అందజేశారు.వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో 33 వార్డులు. పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజ యం సాధిస్తారని ఆయన అన్నారు.ప్రజలు ప్రతిపక్షాలు నమ్మే పరిస్థితిలో లేరని, గత పదివేల కాలం కేవలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని,నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుతున్నా యని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాంలో పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి తీరుతామని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఆయన బీఫాంలో పంపించేశారు

## ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**9వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చింతల్ శ్రీనివాస్ జోరందుకున్న ప్రచారం**



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని తొమ్మిదవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చింతల్ శ్రీనివాస్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు ఏలిన రాజ్యంలో, గాంధీ పుట్టిన దేశంలో జీవనం గడుపుతున్న మన ఓటు విలువను తెలుసుకొని నిజాయితీగా పనిచేసే, ప్రజాసేవ చేసే నాయకులని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. నిరంతరం వార్డు సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ వార్డులో అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదొక్కసారి ఓటు వేసి ఆశీర్వదించండి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అజీజ్**



**మరిపెడ అక్షర విజేత ఫిబ్రవరి 3:-** మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇదొక్కసారి మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించండి అధికారం అంటే కుర్చీ కాదు అని ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో ఉండేదే నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు అభ్యర్థి షేక్ అజీజ్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ 12వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతి ఇంటిని తట్టి సమస్య పరిష్కరించడమే దిశగా ముందుంటానే భరోసా కల్పిస్తూ అని కోరారు. ప్రచారంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి యువ నాయకులు అభినవరెడ్డి గంధసిరి అంబరీష బుచ్చిరెడ్డి గంధసిరి చుక్కం వీరభద్రం ఎండి అప్సర్ దేవరశెట్టి శ్రీశైలం గంధసిరి శ్రీనివాస్ గుండ గాని ఉపేందర్ అశోక్ తదితరులు ప్రచారంలో జోరుగా ఇంటింటికి ఓటు అడుగుతూ అభ్యర్థించారు

## పిట్లం బోయవాడ అంగన్వాడి సెంటర్లో నూతన సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మానం




**అక్షర విజేత పిట్లం 3 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని బోయవాడ గ్రామ అంగన్వాడి సెంటర్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు అంగన్వాడి ఉపాధ్యాయురాలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేతుల మీదుగా తల్లులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్కు వచ్చే ప్రతి చిన్నారి, బాలింతలు, గర్భిణీలు తప్పనిసరిగా సెంటర్కు వచ్చి గుడ్లు, భోజనం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల అభివృద్ధికి ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మంత్రి సీతక్క అంగన్వాడి సెంటర్లకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్లను సక్రమంగా నిర్వహిస్తే పిల్లలు, తల్లులు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కుమ్మరి సునీత జితేందర్ గాండ్ల లింగం, రాజు, హనుమాన్లు, ఎనిగే రాజు, బాలకృష్ణ, మోతిలాల్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్ ఉపాధ్యాయురాళ్లు జయంతి, రాధా, సుమలత, ప్రవీణ, విజయలక్ష్మి, శోభ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డు కౌన్సిలర్ టికెట్ ఆశపడి భంగపడ్డ రాధా విజయ్ కుమార్

**కాంగ్రెస్ పార్టీ పెద్దలు సంప్రదించకపోవడం బాధాకరం**

**ఓటు హక్కు వచ్చినప్పటినుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న**

**కౌన్సిలర్ అభ్యర్థిగా విడ్రా చేసుకున్న రాధా విజయ్ కుమార్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఓటు హక్కు వచ్చినప్పటినుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని 5వ వార్డు కు చెందిన రాధా విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాధా విజయ్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బి ఫామ్ నాకే వస్తుందని అనుకున్నానని తెలిపారు. ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు కిషన్ నాయక్, రత్నారెడ్డి, సత్యం సెట్, సుధాకర్ రెడ్డి, చాపల శ్రీనివాస్ ముదిరాజ్ విత్ డ్రా చేసుకోవాలని ఆదేశించడంతో విత్ డ్రా చేసుకున్నానని అన్నారు.మమ్మలను సంప్రదించకుండా వేరే వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ ఇవ్వకపోయినా పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. భవిష్యత్తులోనైనా కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ వారిని గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బలపరిచిన బక్క అర్చన యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు.

## రాజంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలీస్ అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత పిట్లం 3 :** రాజంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మాదక ద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, యువత పెడదారి పట్టే సామాజిక అంశాలపై పోలీస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు రాజంపేట సబ్-ఇన్స్పెక్టర్ ఎన్. రాజు సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్స్ నంబర్ 8712686094, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని, అనవసరంగా బయట తిరగవద్దని, మంచి లక్ష్యంతో చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. చిన్న కేసు అయినా జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పూర్ణచందర్ రావు, హెడ్మాస్టర్ ఇన్చార్జి స్వర్ణలత ఈశ్వరయ్య, ఉపాధ్యాయ బృందం, షీ టీమ్ డబ్ల్యూపీసీ సౌజన్య, బ్లూకోట్ పీసీ రవీందర్ ప్రేమసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు

మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ.

పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి.

భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు

మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.





**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వ్యవ'సాయ'మేదీ?





జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ 2026-27 అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచక పోగా తగ్గించడం వల్ల చిన్న-సన్నకారు రైతులు మరింత నష్టపోనున్నారు. దేశంలో వ్యవసాయాధారంగా యాభై శాతానికి పైగా ఉన్నా..మొత్తం బడ్జెట్‌లో 2.7 శాతం నిధులే కేటాయించడం ఆందోళన కల్గిస్తోంది. మొత్తం రూ. 53, 47, 315 కోట్ల కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.1.3 లక్షల కోట్లు మాత్రమే. గతేడాది సవరించిన బడ్జెట్ కంటే ఆరు శాతం తక్కువ. ఈ కేటాయింపులను బట్టి చూస్తే.. వ్యవసాయం, రైతులపై ఏ మేరకు పట్టింపు ఉందో స్పష్టమౌతుంది. రైతులకు సాగులో భారీగా పెట్టుబడులు పెరుగుతుండగా, ఇందుకు అనుగుణంగా పంటల మద్దతు ధరలు పెరగడం లేదు. దీంతో రైతాంగం దిన దినం అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. మన దేశంలో సుమారు 350 మిలియన్ల ఎకరాల్లో పన్నెండు కోట్ల మంది రైతులు పంటలు సాగు చేస్తున్నారు.. వీరితో పాటు వ్యవసాయంపై ప్రత్యక్షంగా, పరోక్షంగానూ యాభై శాతానికి పైగా ప్రజలు ఆధార పడి జీవిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతాంగానికి నిధులు కేటాయించాల్సి ఉండగా.. అవేమీ లేకుండా, కార్పోరేట్ వర్గాలకు దున్నుగా నిలిచేలా కేటాయింపులు చేసినట్లు స్పష్టమౌతుంది. ఈ బడ్జెట్‌లో ఎరువుల రాయితీల్లోనూ కోతలు విధించింది కేంద్ర ప్రభుత్వం. గతంలో రూ.1,86,460 కేటాయించగా.. ఈ బడ్జెట్‌లో రూ.1,70,781 కోట్లు ప్రతిపాదించింది సర్కారు. గత సవరించిన బడ్జెట్ కంటే సుమారు రూ. 16 వేల కోట్లు తక్కువ. అహార, వాణిజ్య పంటలకు 600 లక్షల టన్నులకు పైగా ఎరువులు అవసరం. ఆయా పంటలకు నత్రజని, భాస్వరం, పొటాషియం, తదితర యూరియా అవసరం. గత రెండేండ్లుగా కేంద్ర ప్రభుత్వ తీరును పరిశీలిస్తే..ఆయా రాష్ట్రాలకు తక్కువగా ఎరువులను సరఫరా చేస్తూ రాయితీల్లో కోతలు విధిస్తోంది. ఒకవైపు దిగుమతులు తగ్గిస్తూ..మరోవైపు ఉత్పత్తినీ తగ్గిస్తోంది. గత ఖరీఫ్‌లో తెలంగాణలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే...ఈ సమయంలో రామగుండం ఎరువుల కర్మాగారం ఉత్పత్తిని నిలిపి వేసింది. నెలల పాటు యూరియా ఉత్పత్తి చేయక పోవడంతో పంటలకు సకాలంలో ఎరువులందక పంటల దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై గొప్పలు చెప్పుకుంటున్నా. కార్యాచరణలో చూపడం లేదు. నేషనల్ ఆన్ నేచురల్ ఫామింగ్, నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్, పరం పరాగత్ కృషి వికాస్ యోజన..ఇలా పలు కార్యక్రమాలు చేపట్టిన బీజేపీ సర్కారు, ఇందుకు సంబంధించిన కేటాయింపులు మాత్రం నామమాత్రం. ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర- దక్షణాది రాష్ట్రాలను విభజించి పలు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఫలితాలు రాబట్టడం లేదు. సరైన నిధులు కేటాయింపులు లేకపోవడం, పర్యవేక్షణ, లోపించడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. సాధారణంగా కొంత మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేనప్పటికీ, స్వతహాగా రైతులు ఆయా పంటలు సాగు చేస్తున్నారు. ఆయా వివరాలను తమ ఖాతాల్లో వేసుకుంటోంది ప్రభుత్వం. పంటలకు ఎక్కువగా ఫెస్టిసైడ్స్ వినియోగిస్తున్నారనే నెపంతో ద్దటశ వ్యాప్తంగా ఫెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ముసాయిదా బిల్లును రూపొందించి రాష్ట్రాలకు లేఖలు పంపింది కేంద్ర ప్రభుత్వం. ఎరువులు, రసాయణాల తయారీ, అమ్మకాలు, నిర్వహణా బాధ్యతలు తమ చెప్పు చేతల్లో పెట్టకునేలా చట్టాన్ని రూప కల్పన చేసింది. పర్యావరణ రక్షణ, ఆత్మహత్యల నివారణ పేరుతో ఈ చట్టాన్ని తీసుకవస్తోంది. ఇక్కడి వరకు భాగానే ఉన్నా.. ప్రత్యామ్నాయ సేంద్రీయ ఎరువులు, జీవామృతం తయారీకి కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులు, ప్రోత్సాహకాలు ప్రకటించ లేదు.. పంటలకు ఎరువులు, రసాయణాల వియోగంపై రైతులకు సరైన అవగాహన కార్యక్రమాలూ చేయలేదు. ప్రధానంగా మట్టి నమూనా పరీక్షలు చేసి నిర్ధారించే వ్యవస్థనూ విస్తరించ లేదు. దీనివల్ల భవిష్యత్‌లో పంటల దిగుబడి రాక రైతుల మరింత నష్ట పోయే అవకాశాలున్నాయి. మనది వ్యవసాయ దేశం అయినప్పటికీ..ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో సరైన నిధులు కేటాయించక పోవడం బాధాకరం.. ఇలా ప్రతీ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కోతలు విధిస్తూ పోతే..భవిష్యత్‌లో అహార సంక్షోభంతో పాటు ఉపాధి అవకాశాలు మరింతగా క్షీణించే ప్రమాదం పొంచి ఉందనేది వాస్తవం..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

చిలగాని జనార్ధన్ 8121938106

# బాధితురాలికి బంగారు ఆభరణాలు-నగదు అప్పగించిన ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ లో పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి అందజేసి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

**ఘటన వివరాలు:**

రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్ చేరుకున్నారు. కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పోగొట్టుకున్నారు. పర్సు కనిపించక పోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు.

**పోలీసుల వేగవంతమైన స్పందన:**

ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్ కు చెందిన కోలపూరి జగన్ గా గుర్తించి అతనిని సంప్రదించారు.

**డ్రైవర్ నిజాయితీ-పోలీసుల అభినందన:**

పోలీసులు సంప్రదించగానే జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అందులో ఉన్న: తులంన్నర బంగారు రింగు మూడు బంగారు గుండ్లు 750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు.





మంగళవారం వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అందజేశారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు మరియు ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.



# మున్నూరు కాపు రాష్ట్ర కేంద్ర కార్యాలయం కోసం 5 లక్షల రూపాయలచెక్కులు అందజేత.!

## మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు పటేల్!!



**అక్షర విజేత,శివంపేట :** మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణములో తన వంతు పాత్ర పోషించడానికి మున్నూరు కాపు ఫౌండేషన్ లో ట్రస్ట్ సభ్యులు గా చేరే నిబంధనలు అనుసారించి 5 లక్షలు చెల్లించాలి అందులో భాగంగానే ఎం కే సంఘం ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ సంక్షములో మంగళవారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యాయులు కల్లూరి హన్మంత్ రావు వారి కుటుంబ సభ్యులను 5 గురిని చేర్చారు. 1) కల్లూరి హరికృష్ణ, 100,000,2) కుమారి కల్లూరి చందన, 1,00,000, 3) కల్లూరి విశాల్, 1,00,000, 4) కల్లూరి తనీష్ రావు, 1,00,000, 5) కల్లూరి హర్షిత్, 1,00,000 ఇది మొత్తం పెడరల్ బ్యాంక్ అబిడ్స్ బ్రాంచ్ పేరిట చెక్లను హన్మంత్ రావు అందజేశారు. గతంలోనే రూ. 1లక్షా 50 వెలను కల్లూరి హన్మంత్ రావు రాష్ట్ర సంఘం నేతలకు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ అంకితభావం, దాన, సేవా గుణం ఉన్నప్పుడే సమాజం ఎంతో కొంత ప్రగతి సాధిస్తుందన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మున్నూరు కాపు ఫౌండేటేషన్ ట్రస్ట్ సభ్యులు కల్లూరి హన్మంత్ రావు కోకాపేట ఆత్మ భవన నిర్మాణం పనులు వేగవంతంగా జరగాటానికి తన వంతు సహాయంగా వారి కుటుంబ సభ్యులు ఐదుగురిని సభ్యులుగా చేర్చాడాని ప్రతి సభ్యుడు ఓక లక్ష రూపాయల చొప్పున, ఐదుగురివి ఐదు లక్షలు రూపాయలు చెక్స్ అందచేసి ఆయన దాతృత్వన్ని చాటుకున్నారన్నారు. మిగతా రాష్ట్రస్థాయి నేతలు ముందుకు వచ్చి సంఘం రాష్ట్ర కార్యాలయ నిర్మాణంలో తమ వంతు భాగం పంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 31 ఏళ్ల తరువాత ఫిబ్రవరి నెలలో రంజాన్



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఈ ఏడాది ఫిబ్రవరి 18 లేదా 19న రంజాన్ ప్రారంభం: ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ఈ ఏడాది ఫిబ్రవరి 18 లేదా 19వ తేదీన ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దాదాపు 31 ఏళ్ల తర్వాత రంజాన్ మాసం ఫిబ్రవరిలో రావడం విశేషం. చివరిసారిగా 1995లో ఫిబ్రవరి 1న రంజాన్ మొదలైంది. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, నెలవంక దర్శనం తర్వాతే రంజాన్ ప్రారంభమవుతుంది. ఈ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తారు.. సూర్యోదయానికి ముందు సెహ్రీ, సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ నిర్వహిస్తారు. రంజాన్ అనేది ముస్లిం క్యాలెండర్‌లో తొమ్మిదో నెల. ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు!



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు ఇచ్చారు. నేడు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని స్పీకర్ నోటీసులలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా స్పీకర్ నోటీసులు ఇచ్చారు. నేడు విచారణకు హాజరు కావాలని తెలిపారు.

# అంతర్జాతీయ పోటీలకు బధిర విద్యార్థులను సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** ఆలిండియా ఓవరాల్ ఛాంపియన్ సాధించిన బధిర విద్యార్థులకు అభినందన. అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని, అందుకు గల అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గత నెల 29 నుండి ఈనెల 1 వరకు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ది సైలెంట్ ఒలంపియాడ్ -2026 పేరుతో ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. మొత్తం 28 మంది బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జాతీయ స్థాయిలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లోనూ ఈ విద్యార్థులు పాల్గొనేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ బధిర విద్యార్థులు రాణించేందుకు సంసిద్ధం చేయాలని, మరింత శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.కమల ఉదయ కుమారి, ఉపాధ్యాయులు జె.తులసీరామ్, కె.శ్రీనివాస్ ఎన్.సుజాత, బి.అఖిల్, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న 3 వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణం 3వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, వార్డు సమస్యలపై నేరుగా స్పందిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి సృజన కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మంగళవారం పరకాల పట్టణంలోని పద్మశాలి వాడ, గడ్డం వాడ, ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ, కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ మీ ముందుకు వచ్చానని తెలిపారు. మీరు ఆశీర్వదిస్తే 3వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంచగిరి సుధాకర్, ఆలేటి మహేందర్, వార్డు ఇంచార్జి రవీందర్, నాయకులు విష్ణు, అనిల్, ఉమర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్లంలో బైక్ దొంగతనం ఘటనపై క్లూస్ టీం పరిశీలన



**అక్షర విజేత పిట్లం 3 :** పిట్లం మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన మోటార్ సైకిల్ దొంగతనం ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. బాన్సువాడ నుంచి వచ్చిన క్లూస్ టీం అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాలను క్లూస్ టీం నమోదు చేసింది. ఈ తనిఖీల్లో పిట్లం ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, త్వరలోనే నిందితులను గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# పిట్లం కస్తూర్బా గురుకుల పాఠశాలకు లయన్స్ క్లబ్

సౌండ్ సిస్టం విరాళం




**అక్షర విజేత పిట్లం 3 :** పిట్లం కస్తూర్బా గురుకుల పాఠశాలకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.16,000 విలువైన సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నారాయణ, మండల విద్యాధికారి (ఎంఈఓ) దేవి సింగ్, లయన్స్ క్లబ్ సెక్రటరీ బాలు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సౌండ్ సిస్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బంగారగాని దుర్గయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చండి సర్పంచ్!

గైని బైటి ప్రవీణ్ గౌడ్!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చండీ గ్రామంలో బంగారు గాని దుర్గయ్య మరణించారు. ఆ విషయము తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ ఉప సర్పంచ్ సౌజన్య నరేష్ తో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి నేనున్నాను అని భరోసా కల్పించారు. అనంతరం సర్పంచ్ సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సందిల శ్రీనివాస్ గౌడ్, షేక్ నలేహ అబ్దుల్ లతీఫ్, కర్రె వీరేష్, బంగారి గారి వెన్నెల నాగరాజు, గ్రామ బి ఆర్ఎస్ నాయకులు ఏనుగు కృష్ణారెడ్డి, గంటన్న గారి నవీన్, మధు, శంకరయ్య, అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**అక్షర విజేత పిట్లం 3 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రాజన్న ఆలయంలో శివ స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాత షరీఫ్ సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు, శివ స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని దాత షరీఫ్‌ను అభినందించారు. భక్తులకు అన్నప్రసాద సేవ అందించడం ఎంతో పుణ్యకార్యమని, ఇలాంటి సేవలు మరిన్ని కొనసాగించాలని నిర్వాహకులు తెలిపారు.

# చెన్నాపూర్ పాఠశాలకు ఎల్ ఈడి టీవీ అందజేసిన సర్పంచ్ ఉప సర్పంచ్!

ప్రారంభించిన ఎంఈఓ బుచ్చా నాయక్!!





**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చెన్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కొమురయ్య, ఉప సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ సొంత నిధులతో టీవీని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివంపేట మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ హాజరయ్యారు. మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొల్ల భారతి బిక్షపతి ప్రతి మంగళవారం రోజున విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో గుడ్డు అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఉప సర్పంచ్ గుమ్మల శ్రీలత శ్రీనివాస్, వార్డు సభ్యులు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్,మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు వెంకట్ రెడ్డి, సతీష్ యాదవ్, ఊర్మిళా అంజగౌడ్, ఎరుకలి ఎల్లమ్మ సాయిలు, బోయిని సతీష్ యాదవ్, ఆకుల యాదగిరి పార్టీ సీనియర్ నాయకులు యుద్ధం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సా గౌడ్, ఉపాధ్యాయులు లావణ్య. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బుజ్జా నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, సిఆర్పి ఆకుల దాసు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్' ప్రచారానికి 'శ్రీకారం'!

ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు.

బీ-ఫామ్‌లు అందజేసి...అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి



**అక్షర విజేత ఏదులాపురం :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

**గెలుపే లక్ష్యంగా గడప గడపకూ.**

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

**క్లీన్ స్వీపే టార్గెట్!**

వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

# శ్రీ కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట డిస్ట్రిక్ :** మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర దేవస్థానానికి గ్రామానికి చెందిన దాతలు భారీ విరాళాలు అందజేశారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళాల నగదును అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

**విరాళాల వివరాలు:**

ఎరగని వెంకయ్య – అనసూయమ్మ: రూ. 60,116/-

అనంతు లక్ష్మయ్య – లక్ష్మమ్మ: రూ. 50,116/-

ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దైవ కార్యంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని, తమకు ఈ అవకాశం కల్పించిన దేవస్థాన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ దేవుని ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు.

కమిటీ విన్నపం:

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు, భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. దాతలను దేవుడు ఆయురారోగ్యాలతో దీవించాలని ఆకాంక్షించారు.

పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాతి కింది అంజయ్య, ఎరగని వెంకటేశ్వర్లు, యామగాని సైదులు, వెంకటేశ్వర్లు, వట్టికూటి అంజయ్య, ఎలక కృష్ణ, వెంకటేశ్వర్లు, మామిడి శీను, అనంత కాశయ్య, ఆనంద్ బాబు, మేకపోతుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి చేరితే మోసం చేశారు

ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని చివరి నిమిషంలో మోసం.

కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం.

కాంగ్రెస్ పార్టీ కీ రాజీనామా చేసిన జెలమోని మాధవి రవీందర్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గత నెల జనవరి 19న టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, టిడిపికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరితే 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ టికెట్ తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారు. దింతో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. చివరి రోజు... చివరి నిమిషం వరకు కాంగ్రెస్ పార్టీ బీ-ఫామ్ ఇస్తానని చెప్పి, చివరి నిమిషంలో మోసాము చేసి 6వ వార్డులో కనీసం ఓటు కూడా లేని వ్యక్తికీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించి, నన్ను మోసం చేయడం జరిగింది. దింతో నెను తీవ్ర ఆవేదనకు గురై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, కుట్టు మిషన్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అని జలమోని రవీందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ... ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చివరి నిమిషం వరకు బీఫామ్ ఇస్తామని మోసం చేశారని మాల్ రెడ్డి వైఖరి నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ 6 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెలమోని మాధవి రవీందర్ కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేశాను అన్నారు. 6వార్డులో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ హామీ తోనే మున్సిపల్ లో నామినేషన్ వేసామని, చివరి నిమిషంలో మోసం చేశారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగిందని, స్వతంత్ర అభ్యర్థి వర్గిగా పోటీ చేసి గెలుస్తామని దిమా వ్యక్తం చేశారు.

# నేడు ఏడుపాయల జాతర ఏర్పాట్లపై హరిత హోటల్ లో సమీక్ష

హాజరుకానున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్షరవిజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత సన్నిధిలో మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న మహా జాతరకు సంబంధించి బుధవారం ఉదయం 11 గంటలకు ఏడుపాయల హరిత హోటల్ లో సమీక్ష సమావేశం జరుగుతుందని ఏడుపాయల ఆలయ ఈఓ వీరేశం తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధ్యక్షతన జరిగే సమీక్ష సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల విభాగాధిపతులు తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని ఈఓ వీరేశం విజ్ఞప్తి చేశారు.

# కొత్తపల్లి గ్రామపంచాయతీలో వివో బిల్డింగ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడు గోమ్ము మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య





**అక్షర విజేత, దేవరకొండ :** కొత్తపల్లి గ్రామపంచాయతిలో వివో బిల్డింగ్ 10లక్షలతో నూతనంగా నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగింది దేవరకొండ ఎమ్మెల్యే సూచన మేరకు కొత్తపల్లి గ్రామపంచాయతీలో వివో బిల్డింగ్ నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు త్వరలో వివో బిల్డింగ్ ని నిర్మాణం చేసి కొత్తపల్లి గ్రామస్తులకు అందుబాటులో తీసుకురావాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దసురు నాయక్, ఉపసర్పంచ్ మంగమ్మ మంత్రయా,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# మార్కూక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులను తనిఖీ చేసి, ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి సిబ్బందితో మాట్లాడుతూ వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని, మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చేయాలని ప్రతి గర్భిణి ప్రభుత్వ దావఖానాలు ప్రసవం చేసుకోవాలని, ప్రైవేటు ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పనిచేయాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం లను ఆదేశించారు.

# మెట్టుపల్లి గ్రామం లో సర్పంచ్ అద్వర్యం లో గ్రామసభ విజయవంతం..



**అక్షరవిజేత :జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి, 3) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ మంద సుధాకర్ అద్వర్యం లో గ్రామపంచాయతీ ఆవరణలో, గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ లో పలు అంశాలపై చర్చించగా ఒక సమస్య పరిగణములకు తీసుకున్నట్టు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో నల్లాల పైప్ లైన్ గురించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేయాలని గ్రామ సభలో వార్డ్ మెంబర్స్ కార్యదర్శి గ్రామ పెద్దలు గ్రామ సభలో తీర్మానం చేసినట్లు సర్పంచ్ మంద సుధాకర్ తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ఏ లాంటి విభేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు ప్రవారీ గోడ పనులు ప్రారంభించడానికి నేడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాక!

సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!



**అక్షర విజేత,శివంపేట :** మేజర్ గ్రామపంచాయతీ శివంపేట లోని హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధి హామీ పథకం నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు అయినాయి. పాఠశాల ప్రవారి గోడ పనులు ప్రారంభించడానికి నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని, స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్ మరియుపాలకవర్గం సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల బిఆర్ఎస్ పార్టీ, నాయకులను,కార్యకర్తలను గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులను, గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు.

# టి జి ఓ అసోసియేషన్ ఖమ్మం జిల్లా డైరీ ని ఆవిష్కరించిన కమిషనర్ ఆఫ్ పోలీస్











**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా డైరీ ని జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ఈ రోజున సునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం కి ,మరియు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామనుజం కి, అడిషనల్ డీసీపీ లా ఙఆర్డర్ శ్రీ ప్రసాద్ రావు కి మరియు కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రకళ మేడం కి మరియు సీఐ స్వామి కిఅందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు ప్రిన్సిపాల్ పరంజ్యోతి కి మరియు డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు వెంకటేశ్వర రెడ్డి వెంకన్న మరియు కళాశాల అధ్యాపకులు ఆచార్యులు అందరికీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి జి ఓ స్ ' రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు పి ఆర్ సి హెల్త్ కార్డుకు సీపీస్ కు సంబంధించిన అంశాల పురోగతిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్ జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి







ఎలాంటి అనుమాతులు
లేకుండానే అక్రమ షెడ్ల నిర్మాణాలు
మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి
కావడంతో పట్టించుకోని అధికారులు
టి పి ఓ ను సంప్రదించగా
నాకు తెలియదు అంటూ సమాధానం
జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు
ఎన్నిసార్లు సంప్రదించిన సమాధానం లేదు
అక్రమ నిర్మాణాలపై వెంటనే శంషాబాద్ జిహెచ్ఎంసి
జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి

**అక్షర విజేత మహేశ్వరం :** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారి ఇమామ్ కూడా లో అక్రమంగా పెద్ద ఎత్తున షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయి వాటికి ఎలాంటి అనుమాతులు లేకున్నా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నాయి ఇదంతా జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడం ఇదే అదునుగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి ఇదంతా జరుగుతున్న తరుణంలో అక్రమ నిర్మాణాలకు అనుమాతులు ఉన్నాయని టిపిఓ రఘునాథ్ అడగగా నాకు తెలియదు అంటూ తెలుసుకుంటానని సిబ్బందిని పంపిస్తాను అంటూ సమాధానం ఇచ్చారు. జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఫోన్లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బిజెపి అభ్యర్థి కిడ్నాప్

ప్రజాస్వామ్యమా రౌడీ రాజ్యమా
ఓటమి భయంతోనే కిడ్నాప్ పర్వం..
ప్రతిపక్షాల పిరికిపంద చర్య
టైం దాటాక అభ్యర్థి మాయం..
ఇది ప్రజాస్వామ్య ఖూనీ కాదా
దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి.. కిడ్నాపులు కాదు!
కూటమి కుట్రలు సాగవు..
ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాలి.
కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ జిల్లా
అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం.





**అక్షర విజేత ఏదులాపురం :** ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కిడ్నాప్ రాజకీయాలకు తెరలేపాయని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్, తోక పార్టీలైన కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బీజేపీని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన అభ్యర్థిని, నామినేషన్ల ఉపసంహరణ గడువు (మధ్యాహ్నం 3 గంటలు) ముగిసిన తర్వాత ప్రత్యర్థి పార్టీల నాయకులు బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని నెల్లూరి ఆరోపించారు. మా నాయకుల సమక్షంలో ఉన్న అభ్యర్థిని టైం దాటిన తర్వాత ఎత్తుకెళ్లడం రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి విత్ డ్రా చేయించుకోవాలని చూడటం హేయమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు.

**దమ్ముంటే ప్రజల్లో తేల్చుకోండి..**

"మీకు దమ్ముంటే ప్రజాస్వామ్యయుతంగా ప్రజల దగ్గరికి వెళ్లి, వారి ఆశీర్వాదంతో గెలవాలి తప్ప.. ఇలా అభ్యర్థులను కిడ్నాప్ చేసి కాదు," అని నెల్లూరి సవాల్ విసిరారు. నైతికంగా బీజేపీ ఇక్కడ గెలిచిందని, అభ్యర్థులను మాయం చేసినంత మాత్రాన ప్రజాభిమానాన్ని మాయం చేయలేరని స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే బీజేపీ కార్యకర్తలు ఇటువంటి బెదిరింపులకు లొంగరని హెచ్చరించారు.

**ఎన్నికల సంఘానికి ఫిర్యాదు..**

ఈ ఘటనపై పోలీసులకు , రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నాప్ కు పాల్పడిన పార్టీ అభ్యర్థిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును, పోటీ చేసే హక్కును కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలుస్తున్నారనే భయంతోనే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ లు ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని, రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్ అధికారం చేతిలో ఉందని విర్రవీగితే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇలాంటి గూండాయిజాన్ని ఖమ్మం ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. అభ్యర్థులను మాయం చేయగలరేమో గానీ, ఓటర్ల మనసులో ఉన్న బీజేపీని తొలగించలేరని సవాల్ విసిరారు. కిడ్నాప్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అక్రమాలకు పాల్పడిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించే వరకు ఎన్నికల సంఘం వద్ద, న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని అన్నారు. మీడియా సమావేశంలో ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్, ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల కన్వీనర్ నగరికంటి వీరభద్రం , కోకన్వీనర్లు రవి రాథోడ్,రజిని రెడ్డి, జిల్లా కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు కోటమ్మర్తి సుదర్శన్, సాగర్, శాసనాల సాయిరాం, ధాన్య నాయక్ , నున్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్
ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలి
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ)



**అక్షర విజేత: హన్మకొండ :** మంగళ వారం రోజున ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండ పట్టణంలోని ఏకశిలా పార్కు వద్ద గల జార్జిరెడ్డి భవనంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం వెంకటరెడ్డి, ఏ సాంబ లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో మరియు గురుకులాలలో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలపై ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో ఆహారం పదార్థాల్లో నాణ్యత లేకుండా కాలం చెల్లినవి వాడటం వల్ల నిత్యం సంఘటనలు జరుగుతున్నాయి తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు నామమాత్రపు స్పందిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలికిన సమస్యలను నేటికీ అలానే కొనసాగుతున్నాయి. వార్షిక పరీక్షల సమయం దగ్గరవుతున్న కొద్దీ ఈ సమస్యల వలయాంలోనే విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పేద విద్యార్థుల కోసం గొప్పలు చెప్పుకుంటూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్న పాలకులు అవి విద్యార్థులకు అందుతున్నాయో లేదో పట్టించుకోని పాపాన పోలేదు. విద్యాశాఖ మంత్రి లేనందున పర్యవేక్షణ లోపం కూడా స్పష్టంగా కనబడుతుంది. ఇదే సందర్భంగా విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టం అవుతుంది. గత ప్రభుత్వంలో నేటి ప్రభుత్వం లో వసతి గృహాల భోజనం విద్యార్థులకు విషం గా మారుతున్నప్పటికీ కంటితుడుపు చర్యలు తప్ప అధికారుల పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం లేదు. కఠినమైన చర్యలు తీసుకొకపోవడం వలనా, నామమాత్రం పర్యవేక్షణ కారణంగా గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. అద్దె భవనాలలో సరిపడ గదులు లేక మంచినీరు, మరుగుదొడ్ల సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ఏమి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. తక్షణమే వసతి గృహాల సమస్యలను పరిష్కరించు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే పవన్, ఏ సతీష్, ఆర్ రంజిత్, సహాయ కార్యదర్శులు కే గణేష్, జే గణేష్ రాష్ట్ర నాయకులు అర్జున్, వంశీ, రాజు, విజయ్, వినోస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విరాళం

లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ అమర్ నాథ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో గల ప్రాథమికొన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ అమర్ నాథ్,జోషి ఆధ్వర్యంలో ఎర్రవల్లి గ్రామ వాస్తవ్యులైన అమ్మనగారి జగన్మోహన్ రెడ్డి సహకారంతో పాఠశాలకు 50,000 రూపాయలు విరాళంగా అందించారు.పాఠశాల అభివృద్ధికి సహకారం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయుల బృందం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రామ్మోహన్ రెడ్డి,కనకరావ్, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ,రామకృష్ణ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





**బూర్గంపాడు మండలం, సారపాక గ్రామం:** సారపాక గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిఇంగువ రమేష్లి గారి నివాసం వద్ద లివిశాలాంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే విశాలాంధ్ర పత్రిక గత లి74 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోలి పాఠకుల ఆదరణతో నిరంతర విజయాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, సామాన్యుల సమస్యలపై స్వరంగా విశాలాంధ్ర పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ అంశాలపై సమతుల్యమైన వార్తలతో విశాలాంధ్ర పత్రిక ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుందని, భవిష్యత్తులోనూ ఇదే విధంగా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ చెన్నం.హనుమంతరావు. ట్రెజర్ భరత్ పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసిన మైనారిటీ పట్టణ అధ్యక్షుడు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, ఎల్లవేళలా పార్టీ అభివృద్ధి, వార్డు అభివృద్ధి కోసం పాటుపడుతూ, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డు ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, ఎవరైనా పలానా సమస్య అని తన దృష్టికి తీసుకువస్తే అట్టి సమస్య పరిష్కరించే వరకు పట్టు వీడని విక్రమార్కుడిలా శ్రమించి సమస్య పరిష్కరించేలా చూసే ఒక మంచి నాయకుడికి మున్సిపల్ ఎన్నికల్లో చేదు అనుభవం ఎదురైంది... పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులను పక్కన పెట్టి మరొక పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన వ్యక్తికి బీఫామ్ ఇచ్చి అన్యాయం చేసారని కంటతడి పెట్టుకొని బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ . ఎమ్మెల్యే గడ్డం వినోద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి మైనారిటీ నాయకుల నుండి పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 16వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పోరండ్ల కైలాసం



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ 16వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోరండ్ల కైలాసం పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను
ప్రజల్లోకి తీసుకెళ్లి -కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం
పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పరకాల
మున్సిపాలిటీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సాధు సర్వేశం గారు,9వ వార్డు మహిళ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దాసరి పద్మ ,బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్ గారు బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుకునకు కృషి చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని,పరకాల పట్టణ అభివృద్ధి దిశగా టిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 9వ వార్డు చెర్ల పరమేశ్వర్, బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్ పొన్నం శ్రీను, పగిండ్ల భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల రాజేష్, సాదు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైష్ణవి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల్ అధ్యక్షుడు దుసకటి ప్రభాకర్ కూతురు దూసకంటి వైష్ణవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న తీన్మార్ మల్లన్న



**అక్షర విజేత :** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం తనకు ఎప్పుడు ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతరాజు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి



**అక్షర విజేత :** తుర్కపల్లి మండలం దత్తాయ పెల్లి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ జేరుపోతుల కర్ణాకర్ ఆర్ డబ్ల్యు ఎస్ అనంత్ రెడ్డిని కోరారు. మంగళవారం దత్తాయపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా ప్రణాళిక రూపొందించడం కోసం గ్రామానికి వచ్చిన ఏఈకి ఓవర్ హెడ్ ట్యాంకులను చూపించి గ్రామ నీటి సమస్యపై వివరించారు .త్వరలో వచ్చే వేసవిలో గ్రామంలో మంచినీటి సరఫరా ప్రణాళిక పొందించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణ ,వార్డు సభ్యులు గుంటి రాజు, కారోబర్ ఎరుకల స్వామి పాల్గొన్నారు.

# అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం. గువ్వలా ఎగరాలనీ నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా ఆ రెక్కలు!

## ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.


## సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

## మార్పునకు సిద్ధంగా

ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాముల కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్‌స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్‌స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.

# వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే




## అమెరికా కొత్త నిబంధన

అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

## కిలోమీటర్ దూరంలో ఉన్న అక్షరాలను

# కూడా చదవొచ్చు..! మరో సాంకేతిక అద్భుతం!!

**చైనీస్ సైంటిస్టులు డెవలప్‌చేసిన సరికొత్త లేజర్ డివైజ్1 మిల్లీమీటర్ వెడల్పు గల లెటర్స్‌ను సైతం1.36 కిలోమీటర్ల దూరం నుంచి సులభంగా చదవగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.**



రంగు రంగుల కాంతి తరంగాలను ప్రసరింప జేసే లేజర్స్.. దాని సాంకేతికత గురించి మీకు తెలిసే ఉంటుంది. కానీ దూరాన ఉన్న అక్షరాలను సైతం క్షుణ్ణంగా చదవగలిగే సామర్థ్యంగల టెక్నాలజీ గురించి మీరెప్పుడైనా విన్నారా ఇంతకాలమైతే లేదు. కానీ చైనాలోని యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఖూజ)కి చెందిన శాస్త్రవేత్తలు దీనిని అభివృద్ధి చేశారు. దీనిని 'లేజర్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ డివైజ్' అని పిలుస్తున్నారు. ఇంతకీ దీనిని ఎలా డెవలప్ చేశారు? దీనివల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. చైనీస్ సైంటిస్టులు డెవలప్‌చేసిన సరికొత్త లేజర్ డివైజ్1 మిల్లీమీటర్ వెడల్పు గల లెటర్స్‌ను సైతం1.36 కిలోమీటర్ల దూరం నుంచి సులభంగా చదవగల సామర్థ్యం కలిగి ఉంది. అంటే ఈ పరికరం లేజర్ బీమ్స్, స్కాటర్డ్ లైట్ అండ్ అల్గారిథమ్ సాయంతో ఆ చిన్న లెటర్స్‌ను గుర్తించి, ఇమేజ్‌గా రీకన్‌స్ట్రక్ట్ చేసి, దానిని ఉపయోగించే వారికి స్పష్టంగా చూపిస్తుంది. ఇది ల్యాబ్ కండిషన్స్‌లో మాత్రమే కాకుండా, బిజీ సిటీ ఎన్విరాన్‌మెంట్‌లో కూడా పనిచేస్తుంది. కాబట్టి సర్వైలెన్స్ అండ్ రిమోట్ సెన్సింగ్ రంగాలను మార్చివేసే అవకాశం ఉంది. ఇక దీని పనితీరు విషయానికి వస్తే ఈ డివైజ్ 'యాక్టివ్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ' అనే టెక్నిక్‌ను ఉపయోగిస్తుంది. ఇక్కడ సూపర్-క్లియర్ లెన్సెస్‌పై ఆధారపడకుండా, మల్టిపుల్ లేజర్ బీమ్స్‌ను ప్స్యూడోథర్మల్ ఇల్యూమినేషనో టార్గెట్‌పై ప్రకాశిస్తుంది. రెండు సెపరేట్ టెలిస్కోప్స్ స్కాటర్డ్ లైట్‌ను కలెక్ట్ చేసి, అధునాతన అల్గారిథమ్ ద్వారా ఇమేజ్‌ను రీకన్‌స్ట్రక్ట్ చేస్తుంది. దీంతో సింగిల్ టెలిస్కోప్ కంటే ఎక్కువ డీటెయిల్ పొందుతుంది.


ప్రయోజనాలు :

శాస్త్రవేత్తలు డెవలప్ చేసిన 'లేజర్ ఇంటెన్సిటీ ఇంటర్‌ఫెరోమెట్రీ డివైజ్'తో ఒక కిలోమీటర్‌కి పైగా దూరంలో కూడా మిల్లీమీటర్ స్కేల్ (1-3 ఎఎ) ఆబ్జెక్ట్స్ లేదా టెక్ట్స్‌ను స్పష్టంగా చదవడం/చూడటం సాధ్యమవుతుంది. సాధారణ టెలిస్కోప్ లేదా కెమెరాలకు ఇది అసాధ్యం. సర్వైలెన్స్ అండ్ సెక్యూరిటీ అప్లికేషన్స్ వల్ల దూరంలో ఉన్న టార్గెట్‌లను అంటే.. వ్యక్తులు, వాహనాలు, సైన్స్ బోర్డులు, లేదా డాక్యుమెంట్లను హై-రిజల్యూషన్‌తో మానిటర్ చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది స్పై ఆపరేషన్స్, బోర్డర్ సెక్యూరిటీ, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌లలో విప్లవాత్మక మార్పు తీసుకురాగలదు. కిలోమీటర్ దూరంలోని చిన్న ఆబ్జెక్ట్స్‌ను గుర్తించడం, వాటి డీటెయిల్స్ తెలుసుకోవడం సాధ్యమవుతుంది. పైగా ఇది స్పేస్ సేఫ్టీ అండ్ శాటిలైట్ ఆపరేషన్స్‌కు చాలా ఉపయోగకరం. దూరంలో ఉన్న పురాతన శిలాశాసనాలు, గుడిగోడలపై రాసిన టెక్ట్ లేదా డీటెయిల్డ్ కార్వింగ్స్‌ను దగ్గరకు వెళ్లకుండానే స్పష్టంగా చూడటం, డాక్యుమెంట్ చేయడం సాధ్యమవుతుంది. ఇది ఆర్కియాలజిస్టులకు సేఫ్ అండ్ ఎఫిషియెంట్ టూల్‌గా పనిచేస్తుంది. జంతువులను దూరం నుంచి గుర్తించడం, వాటి బిహేవియర్ లేదా ట్యాగ్‌లు/మార్కింగ్స్ చదవడం కూడా సులభం అవుతుంది. వాతావరణ పరిస్థితులను.. దూరపు ప్రాంతాలను గుర్తించడం, గమనించడం, అంచనా వేయడం, అధ్యయనం చేయడం సాధ్యం అవుతుంది. బిజీ సిటీ లేదా ఔట్‌డోర్ ఎన్విరాన్‌మెంట్‌లో కూడా పనిచేస్తుంది. అయితే ఇది ల్యాబ్ ప్రోటోటైప్ మాత్రమే. అంటే ఇంకా పరిశోధన దశలోనే ఉంది. సాధారణ ప్రజలు లేదా మార్కెట్లో కమర్షియల్‌గా అందుబాటులో లేదు. భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు.

## 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ..

# ఆర్థిక మంత్రి ఆసక్తికరమైన ట్వీట్

**భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ అంటూ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.**




భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ఇక మహర్దశ అంటూ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. అందులో " భారతదేశ తయారీ రంగానికి, ఎగుమతిదారులకు ఇది ఒక చారిత్రాత్మకమైన రోజు అని తెలిపారు. "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన విజయవంతమైన చర్చల ఫలితంగా ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఆర్థిక మంత్రి ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలు సఫలం కావడం, సుంకాలు తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించిన పరిణామంపై ఆర్థిక మంత్రి స్పందిస్తూ.. ఇది భారతీయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో గొప్ప అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ, ప్రెసిడెంట్ ట్రంప్‌ల సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఈ అసాధ్యమైన ఒప్పందం సాధ్యమైందని ఆమె కొనియాడారు. ఈ నిర్ణయం ద్వారా ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత ఎగుమతులకు ప్రయోజనాలు

ప్రస్తుతం అమెరికా విధిస్తున్న సుంకాలు 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గడం వల్ల భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, ఐటీ పరికరాలు, ఇతర కీలక ఉత్పత్తుల ధరలు అమెరికా మార్కెట్‌లో తగ్గుతాయి. దీనివల్ల పొరుగు దేశాలైన చైనా (34%), బంగ్లాదేశ్ (20%), పాకిస్థాన్ (19%) లతో పోలిస్తే భారతీయ వస్తువులకు మార్కెట్‌లో అధిక పోటీతత్వం లభిస్తుంది.

ద్వైపాక్షిక సంబంధాల్లో మైలురాయి

కేవలం వాణిజ్య పరంగానే కాకుండా, వ్యూహాత్మకంగా కూడా ఈ ఒప్పందం అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. రష్యా నుండి చమురు కొనుగోళ్ల నిలిపివేత, అమెరికా నుంచి ఇంధన దిగుమతుల పెంపు వంటి అంశాలతో ముడిపడి ఉన్న ఈ డీల్, భవిష్యత్తులో భారత్-అమెరికా బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సుంకాల తగ్గింపు తక్షణమే అమల్లోకి రానుండటంతో భారతీయ వాణిజ్య వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్రం వివరణ

## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్రం వివరణ ఇచ్చింది.



మేరకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. 'అమెరికాతో చారిత్రాత్మక వాణిజ్యం ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాబోతోంది. ఈ ట్రేడ్ డీల్‌పై ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మొద్దు. కావాలనే కుట్రపూరితంగా ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విషం చిమ్ముతున్నారు. దీనిని ప్రజలంతా గమనించాలి' అని పీయూష్ గోయల్ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఈ వాణిజ్య ఒప్పందంతో దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలను 18 శాతానికి తగ్గాయి. దీనికి కారణం భారత్‌లోని అమెరికా రాయబారిగా పని చేస్తున్న సెర్గియో గోర్ అని తెలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరోస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేసినట్లు సమాచారం. కొంతకాలం క్రితం ట్రంప్ టారిఫ్‌లు, ఆయన చేసిన ప్రకటనలు రెండు దేశాల సంబంధాల్లో ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఆయన చొరవ తీసుకుని.. రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చినట్లు తెలుస్తోంది.

# లక్షణాల్లేకుండానే కబళించే "ఊపిరితిత్తుల వ్యాధులు" - ఆస్తమా ఎలా వస్తుందో తెలుసా

**జీవనశైలి మార్పులు, ఆహార అలవాట్లలో మార్పులు అనివార్యం - నిపుణులు ఏమంటున్నారో మీ కోసం!**



నీరు, ఆహారం లేకుండా కొద్దిరోజులు బతకొచ్చేమో! కానీ, శ్వాస తీసుకోకుండా ఒక్క క్షణమైనా ఉండలేం. మనం పుట్టినప్పటి నుంచి ఊపిరితిత్తులు ఈ పనిలోనే నిమగ్నమవుతాయి. శరీరంలోని అన్ని కణాలు, కణజాలాలకు రక్తం ద్వారా ఆక్సిజన్ అందిస్తాయి. అంతేకాదు, కణాలు ఆక్సిజన్ ను వాడుకున్నాక వాటి నుంచి పుట్టుకొచ్చే కార్బన్ డయాక్సైడ్ వంటి వాయువులను బయటకు పోయేలా చేసేవీ ఊపిరితిత్తులే. శరీరంలో ఇంతటి ముఖ్యమైన అవయవానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లుతో పాటు వాతావరణ కాలుష్యం దెబ్బతీస్తుంది. ఈ క్రమంలో లంగ్స్ కు ప్రధానంగా వచ్చే సమస్యలు? ఇన్ని అవరోధాలు దాటి అవి ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!

గుల్లవుతున్న యువత ఊపిరితిత్తులు :

దేశ వ్యాప్తంగా ఏటా 81,700 కేసులతో యువతను లంగ్ క్యాన్సర్ కబళిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొన్ని ఊపిరితిత్తుల వ్యాధులు ప్రారంభ దశలో ఎటువంటి స్పష్టమైన లక్షణాలను చూపవు. అందుకే వీటిని 'సైలెంట్ కిల్లర్స్' అంటారు. ఒకప్పుడు వృద్ధులకు వచ్చేవిగా మాత్రమే భావించే ఊపిరితిత్తుల క్యాన్సర్, సీవోపీడీ, టీబీ వంటివి ఇప్పుడు యువకుల్లోనూ కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, స్లీప్ అప్నియా, బ్రోన్కైటిస్, పల్మనరీ ఫైబ్రోసిస్ లాంటి ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

ఆస్తమా, న్యుమోనియా వంటి జబ్బులు :

ఈ రెండు వేరువేరుగా ఉంటుంది. ఆస్తమా దుమ్ము, మొక్కుల పుప్పొడి రేణువులు, పెంపుడు జంతువుల నుంచి డాంఫ్రస్ వల్ల కొంతమందికి ఆస్తమా వస్తుంది. కొంతమందికి వారసత్వం ద్వారా 40-50 శాతం ద్వారా సంక్రమించవచ్చు. కానీ, న్యుమోనియా అనేది వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక రకమైన ఇన్ఫెక్షన్. సీజనల్ ఫ్లూ ద్వారా న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంది. ఇది ఊపిరితిత్తులలోని గాలి గదులను (గాశ్రీజవశీశ్రీఱ) శ్లేష్మంతో నిండిపోతుంది. ఫలితంగా, ఆక్సిజన్ లెవల్స్ తగ్గిపోవడం, ఆయాసం వస్తుంది.

వాయు కాలుష్యం :

పొగమంచులో మార్నింగ్ వాకింగ్ వెళ్లేవారు, కాలుష్యభరిత ప్రాంతాల్లోని పాఠశాల్లో కూర్చొనే విద్యార్థులు, ట్రాఫిక్ లో రోజువారీ ప్రయాణాలు చేసేవారు, ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే విషపూరితమైన గాలిని పీలుస్తున్నారు. దీనివల్ల ఊపిరితిత్తులు చిన్న వయసులో గుల్లవుతున్నాయంటున్నారు నిపుణులు. ఇలా కాలుష్యం వల్ల లంగ్ క్యాన్సర్, బ్రోన్కైటిస్, సీవోపీడీ, ఆస్తమా లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, బయటిగాలి మాత్రమే కాదని, వంటింట్లో వెలువడే వాయువులూ కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని వివరిస్తున్నారు.

స్మోకింగ్ :

సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులకు కలిగే నష్టం చాలా తీవ్రమైనది. స్మోకింగ్ చేసినప్పుడు అది గుండె, మెదడుకు సంబంధించిన రక్తనాళాలపై ప్రభావం చూపిస్తుంది. తద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ పెరుగుతుంది. సిగరెట్ పొగలో 4000 నుంచి 5000 రకాల హానికరమైన రసాయనాలు ఉంటాయి. వీటిలో కనీసం 70-80 రకాల క్యాన్సర్ వ్యాధులకు కారణమవుతాయట. ఈ క్రమంలో రోజుకు ఒక్క సిగరెట్ తాగినా లంగ్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్ని మానేస్తే పదేళ్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 50 శాతం తగ్గుతుందని అనేక అధ్యయనాల్లో వెల్లడైందని చెప్తున్నారు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసా :

కాలుష్యం, కఫం, ఇతర మలినాలు లోపలకి వెళ్లి ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు లంగ్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి. లంగ్స్ వాటంతట అవే శుభ్రమవుతాయి. అయితే, జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లతో ఈ సహజ ప్రక్రియ మరింత మెరుగవుతుంది. దీర్ఘశ్వాస తీసుకోవడం, మైండ్‌ఫుల్ బ్రీతింగ్ ద్వారా లంగ్ కెపాసిటీ పెరుగుతుంది. ఊపిరితిత్తులకు అందే ఆక్సిజన్ మోతాదు మెరుగవుతుంది. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచాలి. అప్పుడు ఊపిరితిత్తుల్లోని కఫం కరిగిపోతుంది. మలినాలు బయటకు పోతాయి. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ని ఉపయోగించాలి. అల్లం, పసుపు, నిమ్మజాతి పండ్లు, ఆకుకూరలు, క్యారెట్లు, హెర్బల్ టీలు యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఊపిరితిత్తుల్లోని మలినాలను శుభ్రం చేస్తాయి. వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి కార్డియో ఎక్సర్ సైజ్ లు ఊపిరితిత్తులను దృఢంగా మారుస్తాయి. యోగా కూడా మంచి ఫలితాన్నిస్తుంది. యూకలిప్టస్, పుదీనా ఆకులను వేసి మరిగించిన నీళ్లతో ఆవిరి పట్టుకుంటే కఫం తొలగిపోతుంది. ఇవి అప్పటికప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని తొలగిస్తాయి. నిత్యం కాలుష్యంలో పనిచేసే కార్మికులు వెంటిలేషన్ బాగుండేలా చూసుకోవాలి. హానికరమైన పొగలను బయటకు పంపే ఎగ్జాస్ట్ ఫ్యాన్స్ ఉపయోగించాలి. గాలిలోని ధూళిని నిరోధించడానికి చీ95 మాస్క్‌లు లేదా రసాయన పొగలను అడ్డుకునే హాఫ్ ఫేస్/ఫుల్ ఫేస్ రెస్పిరేటర్లను తప్పనిసరిగా ధరించాలి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఏటా పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# డబ్ల్యూపీఎల్‌లోకి చెన్నై సూపర్ కింగ్స్- ఎప్పుడో చెప్పిన ఫ్రాంఛైజీ సీఈఓ

**ఎట్టకేలకు డబ్ల్యూపీఎల్‌లోకి అడుగు పెట్టనున్న చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ- సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ వెల్లడి**




మహిళల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్ కే) సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో సీఎస్‌కే ఫ్రాంఛైజీ డబ్ల్యూపీఎల్‌లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. తమిళనాడులో జరిగిన 'ఇన్వెస్ట్ ఇన్ తమిళనాడు' సదస్సులో సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఈ విషయాన్ని వెల్లడించారు. మహిళల క్రికెట్‌లో పెట్టుబడులు పెట్టడమే తమ మొదటి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి రాకపోయినా, భవిష్యత్తుల్లో మహిళల క్రికెట్ జట్టులో పెట్టుబడులు పెట్టడానికి ఫ్రాంచైజీకి స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఫ్రాంచైజీ దీర్ఘకాలిక ప్రణాళికల గురించి అడిగినప్పుడు విశ్వనాథన్ ఇలా అన్నారు. "ప్రస్తుతమే ఈ నిర్ణయం అమల్లోకి రాకపోయినా, భవిష్యత్తులో సీఎస్‌కే తన పరిధిని విస్తరించనుంది. అందులో తొలి ప్రాధాన్యం మహిళల క్రికెట్‌కే ఉంటుంది. కాలక్రమేణా ఇతర క్రీడల్లో కూడా సీఎస్ కే అవకాశాలను అన్వేషించవచ్చు." అని కాశీ విశ్వనాథన్ తెలిపారు. ప్రస్తుతం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు మాత్రమే ఉన్నాయి. అవి ముంబయి, బెంగళూరు, ఢిల్లీ, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్. అయితే చెన్నై, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఇప్పటివరకు మహిళల లీగ్‌లోకి ప్రవేశించలేదు.లీగ్ ను విస్తరించడంపై చర్చలు అయితే, ఇటీవలి కాలంలో డబ్ల్యూపీఎల్ విస్తరణపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో చేరే కొత్త జట్లు గురించి ఫ్రాంచైజీ యజమానులు బహిరంగంగా చర్చించారు. డబ్ల్యూపీఎల్ వేలం సమయంలో, ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్, లీగ్ ను విస్తరించడంపై బీసీసీఐ పరిశీలిస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, రెండు లేదా మూడు వేదికల్లో మాత్రమే 'కారవాన్ ఫార్మాట్ 'లో జరుగుతోంది. కానీ భవిష్యత్తులో 'హోమ్ అండ్ అవే' విధానంలో టోర్నమెంట్ నిర్వహించాలన్నది బీసీసీఐ లక్ష్యమని జిందాల్ చెప్పారు. 2025లో జరిగిన వేలం సమయంలో 'హోమ్ అండ్ అవే' గురించి ఆయన ప్రస్తావించారు. డబ్ల్యూపీఎల్‌ను కూడా హోమ్ అండ్ అవే ఫార్మాట్‌లో చూడాలని తాము కోరుకుంటున్నామని జిందాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్ల్యూపీఎల్ కోసం కేటాయించిన సమయం చాలా తక్కువగా ఉందన్నారు. భవిష్యత్తులో తమకు ఎక్కువ సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. అప్పుడు లీగ్ మరింత బలపడుతుంది! అదేవిధంగా, రాబోయే రోజుల్లో కొత్త జట్లు రావడం తప్పనిసరిగా జరుగుతుందని కూడా జిందాల్ పేర్కొన్నారు. "ఏదో ఒక సమయంలో ఒకటి లేదా రెండు కొత్త జట్లు చేరతాయని నేను భావిస్తున్నాను. అప్పుడు లీగ్ మరింత బలపడుతుంది. 14 నెలల వ్యవధిలోనే రెండు డబ్ల్యూపీఎల్‌లు జరుగుతున్నాయి. బీసీసీఐ ఒక జట్టును జోడించి, దానితో పాటు హోమ్-అండ్-అవే ఫార్మాట్‌కు మారాలని ప్లాన్ చేస్తోందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అది క్రికెట్ అభిమానులకు, ఆటగాళ్లకు, అలాగే క్రికెట్ అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని జిందాల్ పేర్కొన్నారు. ముగింపు దశకు చేరుకున్న డబ్ల్యూపీఎల్! ఇదిలా ఉండగా, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంది. ఈ సీజన్ ఫైనల్ ఫిబ్రవరి 5న జరగనుంది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గురువారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్ సీబీ) ఘన విజయం సాధించింది. 144 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఛేదించింది. అయితే, ఈ రోజు (మంగళవారం) సాయంత్రం గుజరాత్ జెయింట్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్స్ లో ఆర్ సీబీతో తలపడనుంది.

# సుంకాల తగ్గింపుతో ఎగుమతుల్లో భారత్ ఆధిపత్యం- బంగ్లాదేశ్, చైనా, పాక్‌కు భారీ దెబ్బ

**అమెరికాతో భారత్ కొత్త వాణిజ్య ఒప్పందం- ఆసియా ఎగుమతి మార్కెట్‌లో టాప్ లో భారత్**



ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య ఒప్పందానికి ఎట్టకేలకు తెరపడింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లు 50శాతం టారిఫ్‌లతో ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌కు దూరంగా భారత్, సుంకాల తగ్గింపుతో ముందంజలోకి దుసుకొచ్చింది.

మొదటి స్థానంలో భారత్

అమెరికా సవరించిన టారిఫ్‌లతో భారతీయ ఎగుమతిదారులకు ఏకంగా 32 శాతం పన్ను భారం తగ్గింది. ఇది భారత ఎగుమతులకు భారీ ఊరట అని చెప్పాలి. భారత్ ఆసియా ఎగుమతి మార్కెట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఎగుమతుల్లో ప్రాంతీయ ప్రత్యర్థులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. ఈ డీల్ ముందు వరకు ఆసియాలోనే భారీగా అమెరికా టారిఫ్‌లను ఎదుర్కొన్న దేశం భారత్. ఒక్కరాత్రిలో అది తలకిందులైంది. ఇప్పుడు 18శాతంతో అతి తక్కువ సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాలో టాప్‌లోకి వచ్చేసింది. ప్రస్తుతం పాకిస్థాన్‌పై 19శాతం, శ్రీలంకపై 20శాతం, బంగ్లాదేశ్‌పై 20శాతం, వియత్నాంపై 20శాతం, ఇండోనేషియా, మలేసియా, థాయ్‌లాండ్‌పై 19శాతం చొప్పున, చైనాపై 34శాతం సుంకాలు అమల్లోకి ఉన్నాయి. చైనాపై భారత్ కంటే దాదాపు రెట్టింపు టారిఫ్‌లు అమల్లో ఉండటం గమనార్హం. అయితే ఆసియాలో అఫ్గానిస్థాన్ ఒక్కటే భారత్ కంటే తక్కువ టారిఫ్‌లు 15శాతం ఎదుర్కొంటోంది. కానీ, ఆసియా ఎగుమతి మార్కెట్‌లో అఫ్గానిస్థాన్ భారత్‌కు ఏ మాత్రం పోటీ కాదు.

భారత్‌కు ప్రయోజనాలు ఇవే

టారిఫ్‌ల తగ్గింపుతో అమెరికా మార్కెట్లో భారతీయ ఉత్పత్తులు చౌకగా లభించి, ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, పాదరక్షల వంటి కీలక రంగాలలో వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీ పడుతున్న భారతీయ కంపెనీలకు భారీ ఊరట కలగనుంది. టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ, ఫార్మా రంగాలు అమెరికా మార్కెట్‌లో మరింత పోటీనిస్తాయి. సుంకాల సవరింపు తర్వాత ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనాతో పోలిస్తే భారత్ ఇప్పుడు చాలా బలీయమైన స్థితిలో ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను తమ తయారీ కేంద్రాలను చైనా నుంచి భారత్‌కు మార్చేలా ప్రోత్సహిస్తుంది. భారత్ కూడా అమెరికా ఉత్పత్తులపై ఉన్న సుంకాలను, అడ్డంకులను తొలగించి, 'జీరో' స్థాయికి తీసుకెళ్లడానికి ఒప్పుకున్న నేపథ్యంలో ఇరు దేశాల వాణిజ్యం కొత్త పుంతల తొక్కనుంది.

ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన 30 నిమిషాల ఫోన్ సంభాషణ అనంతరం, భారత్ నుంచి వచ్చే ఎగుమతులపై సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. గత ఏడాది కాలంగా భారత్ నుంచి అమెరికాకు వెళ్లే ఉత్పత్తులపై మొత్తం 50 శాతం వరకు సుంకాల భారం పడుతోంది. ఇందులో 25శాతం పరస్పర సుంకాలు కాగా, రష్యా నుంచి ఆయిల్ కొంటున్నామన్న కారణంతో మరో 25శాతం టారిఫ్‌లను అదనంగా ట్రంప్ భారత్‌పై విధించారు. అయితే తాజా డీల్‌లో భాగంగా అదనపు సుంకాలను పూర్తిగా తొలగించిడమే కాకుండా, పరస్పర టారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

సుంకాల తగ్గింపుపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి చేస్తే, అది ప్రజలకు మేలు చేయడమే కాకుండా, పరస్పర ప్రయోజనకరమైన సహకారం కోసం అపారమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ట్రంప్ నాయకత్వం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. శాంతి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ట్రంప్‌తో కలిసి పని చేస్తామని చెప్పారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com